Visit us @ www.sooryasena.com RNI. No.: TELTEL/2023/85598

2nd YEARS ANNIVERSARY CELEBRATION

# సూర్యసేన

మా అక్షరం ప్రజల మార్పు కోసం తెలుగు దిన పత్రిక

Published from: Nalgonda - Hyderabad - Warangal - Khammam - Karimnagar - Mahabubnagar - Vijayawada - Guntur - Kurnool




ఆదివారం SUNDAY || 15.06.2025 || నల్గొండ NALGONDA || సంపుటి (Volume): 2 సంచిక (Issue) : 294 || పేజీలు (Pages) : 8 వెల (Rs.) : 2/- || ఎడిటర్: పాల్వాయి జానయ్య Editor: Palvai Janaiah

## ఏసీపీకి అవార్డు...

## గవర్నర్ చేతుల మీదుగా అందజేత



పెద్దపల్లి జూన్, 14 (సూర్యసేన ప్రతినిధి): ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణకు బెస్ట్ మోటివేటర్ అవార్డును తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అందజేశారు. శనివారం హైదరాబాద్ లో జరిగిన ఓ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణకు అవార్డు అందించారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి రక్తదాతలను ప్రోత్సహించారని జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ నివేదిక అందించి సిఫారసు చేయడంతో ఏసీపీ కృష్ణ ను బెస్ట్ మోటివేటర్ అవార్డు కు ఎంపిక చేశారు. రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న పెద్దపల్లి ఏసీపీ గజ్జికృష్ణను పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.

## బ్లాక్ బాక్స్‌లో ఏముందో...

# తెలుసుకునేందుకు ఎదురుచూస్తున్నాం

## - పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు



2వ పేజీ లో...

న్యూఢిల్లీ, జూన్, 14 (సూర్యసేన ప్రతినిధి): తన తండ్రి కూడా విమానం ప్రమాదంలోనే మరణించారని ఆ బాధ అర్థం చేసుకోగలనని పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. విమాన దుర్ఘటన మరణించిన వారి కుటుంబాల బాధను అర్థం చేసుకోగలనని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రమాదం జరిగిన వెంటనే ఘటనాస్థలిలో సహాయచర్యలు చేపట్టారని, గుజరాత్ ప్రభుత్వం, పౌరవిమాన శాఖ సంయుక్తంగా స్పందించిందని చెప్పారు. మంటలార్పి.. మృతదేహాలను వెంటనే అక్కణ్నుంచి తరలించామని, ఈ దుర్ఘటనను పౌరవిమాన శాఖ అత్యంత తీవ్రంగా పరిగణిస్తోందని తెలియజేశారు.

దుర్ఘటనపై విచారణకు తక్షణమే ఐదుగురు సభ్యుల కమిటీ వేశామని, అవసరమైతే మరికొంతమంది సభ్యులనూ బృందంలో చేరుస్తామని అన్నారు. బ్లాక్ బ్లాక్స్ విశ్లేషణ తర్వాత ఏం జరిగిందనేది పూర్తిగా తెలుస్తుందని, బ్లాక్ బాక్స్ లో ఏముందో తెలుసుకునేందుకు తామూ ఆతృతగా ఎదురుచూస్తున్నాం అని రామ్మోహన్ పేర్కొన్నారు. హెూం సెక్రటరీ ఆధ్వర్యంలో మరో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశామని, వివిధ రంగాలకు నిపుణులతో కమిటీ వేశామని చెప్పారు. పౌరవిమానయాన సంపూర్ణ దర్యాప్తు జరిపేందుకు ఈ కమిటీ సభ్యులు దోహదపడతారని, 787 సిరీస్ ను తరచుగా తనిఖీలు చేయాలని ఆదేశాలు ఇచ్చామని అన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వాలు చేస్తున్న చిరుసాయం కాస్త ఊరట కలిగిస్తుందని ఆశిస్తున్నానని రామ్మోహన్ స్పష్టం చేశారు.

## వైసిపి ప్రభుత్వంలో పెట్టుబడిదారులు పారిపోయారు: పార్థసారధి



అమరావతి జూన్, 14 (సూర్యసేన ప్రతినిధి): మహిళలను అవమానపరిచే చర్యలు వైసిపి పార్టీ చేస్తోందని ఎపి మంత్రి పార్థసారధి అన్నారు. వైసిపి ప్రభుత్వంలో పెట్టుబడిదారులు పారిపోయారని విమర్శించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ..సూపర్ సిక్స్ పథకాలు ఏడాది పాలన లో అమలు చేశామని, తల్లికి వందనం కింద ఎంతమంది పిల్లలు ఉన్నా వైసిపి అమ్మఒడికి రూ.15 వేలు ఇస్తామని చెప్పిందని తెలిపారు. అమ్మఒడి పిల్లలందరికి ఇస్తామని ఒక్కరికే ఇచ్చిందని అన్నారు. పోలవరం ప్రాజెక్టు 2027కు పూర్తి చేస్తామని పార్థసారధి పేర్కొన్నారు.

# హాలీవుడ్‌ను తీసుకురండి

హైదరాబాద్, జూన్, 14 (సూర్యసేన ప్రతినిధి): హాలీవుడ్ అంటే అమెరికా, బాలీవుడ్ అంటే ముంబై అనే పరిస్థితిని ఇక నుంచి మర్చిపోయి.. అ సలు సినిమా అంటేనే హైదరాబాద్ అనే స్థాయికి తీసుకురావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. దీనికి ద ర్శకుడు రాజమౌళి బాధ్యత తీసుకోవాలని కోరారు. భారతీయ సినీ పరిశ్రమ అంటే తెలుగు సినీ పరిశ్రమ అని సిఎం వ్యాఖ్యానించారు. ప్రపంచం గర్వించే స్థాయికి తె లుగు సినిమా ఎదిగిందని ప్రశంసించారు.



2వ పేజీ లో...

## విమాన ప్రమాదంపై...

# ప్రత్యేక కమిటీ

న్యూఢిల్లీ, జూన్, 14 (సూర్యసేన ప్రతినిధి): అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన దుర్ఘటనను కేంద్ర పౌర విమానయానశాఖ అత్యంత తీవ్రంగా పరిగణిస్తోందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నా యుడు తెలిపారు. విమానయాన భద్రతపై శనివారం ఆయన ఉన్నతాధికారులతో స మీక్ష నిర్వహించారు. అనంతరం ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. ప్రమాదం జరిగిన వెంటనే సంఘటనాస్థలిలో సహాయ చర్యలు చేపట్టినట్టు తెలిపారు. గుజరాత్ ప్రభుత్వం, పౌరవిమానయాన శాఖ సం యుక్తంగా స్పందించినట్టు పేర్కొన్నారు. "సంఘటన జరిగిన వెంటనే మంటలార్పి.. మృతదేహాలను అక్కడి నుంచి తరలిం చాం. దుర్ఘటనపై విచారణకు తక్షణమే ఐ దుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చే శాం. అవసరమైతే మరికొంత మంది సభ్యులనూ బృందంలో చేరుస్తాం. శుక్రవారం సాయంత్రం ఘటనాస్థలిలో బ్లాక్‌బాక్స్ దొరికింది. దానిని విశ్లేషించిన తరువాత ఏం జరిగిందనేది పూర్తిగా తెలుస్తుంది. అందులో ఏముందో తెలుసుకునేందుకు మేమూ ఆతృతగా ఎదురు చూస్తున్నాం. దుర్ఘటనలో మరణించిన వారి కుటుంబాల బాధను అర్థం చేసుకోగలను. నా తండ్రి కూడా ప్రమాదం లోనే మరణించారు. ఆ బాధ నాక్కూడా తెలుసు. హెూంశాఖ సెక్రటరీ ఆధ్వర్యంలో మరో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశాం.

## కాంగ్రెస్ ప్రభుత్వానికి ముల్లుకుచ్చుకుంటే.. బిజెపి నేతలకు నొప్పిలేస్తుంది: నిరంజన్ రెడ్డి



హైదరాబాద్ జూన్, 14 (సూర్యసేన ప్రతినిధి): కాంగ్రెస్, బిజెపిపై బిఆర్ఎస్ మాజీ మంత్రి నింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఫైరయ్యారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ముల్లుకుచ్చుకుంటే.. రాష్ట్ర బిజెపి నేతలకు నొప్పిలేస్తుందని అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, ప్రాజెక్టులలో జరుగుతున్న నష్టాల మీద రాష్ట్ర బిజెపి నేతలు, ప్రజా ప్రతినిధులు, కేంద్ర ప్రభుత్వం స్పందించడం లేదని మండిపడ్డారు. ప్రాజెక్టుల్లో నష్టాలపై ఎలాంటి కమిషన్లు వేయదని.. విచారణ కూడా చేయదన్నారు. శ్రీశైలం సొరంగం కూలినా.. సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలినా.. వట్టెం పంప్ హౌస్ మునిగినా.. కేంద్రం ఎందుకు కమిషన్లు పంపడం లేదని మాజీ మంత్రి ప్రశ్నించారు. వాటి మీద విచారణకు రాష్ట్ర బిజెపి నేతలు ఎందుకు డిమాండ్ చేయరని నిరంజన్ రెడ్డి నిలదీశారు.

## ప్రతిఘటిస్తున్నది మేము...

# సాగిలపడింది మీరు



హైదరాబాద్, జూన్, 14 (సూర్యసేన ప్రతినిధి): బనకచర్ల–గోదావరి లింక్ ప్రాజెక్టును గట్టిగా ప్రతిఘటించిందే తమ ప్రభుత్వమని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్త మ్ కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన ప్రకటనపై మంత్రి ఉత్తమ్ తీవ్రంగా స్పం దించారు. బిఆర్ఎస్ ముఖ్యమంత్రి కె సిఆర్, ఏపి ముఖ్యమంత్రి జగన్‌మోహ న్ రెడ్డి లోపాయికారిగా కుదుర్చుకున్న ఒప్పందాలు తెలంగాణకు శాపంగా మారాయని విమర్శించారు. ఏపి సిఎం నిధుల కోసం రాసిన లేఖపై తాను జనవరి 22 నే కేంద్రానికి రాసిన లేఖను మంత్రి ఉ త్తమ్ కుమార్‌రెడ్డి ఉదహరించారు. అధికారికంగా ఉన్న అభ్యంతరాలను లేవనెత్తుతూనే జూన్ 13 నాటి ప్రతిపాదనలను తిరస్కరించడంతో పాటు డిపిఆర్ ప్రతిపాదనలను నిలువరించి టెండర్లను రద్దు చేయాలని తాను డిమాండ్ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయ పోరాటానికి సిద్దంగా ఉందన్నారు.

2వ పేజీ లో...

# పహల్గాం ఉగ్రదాడిలో మరణించిన హార్స్ రైడర్ భార్యకు ప్రభుత్వ ఉద్యోగం



శ్రీనగర్ జూన్, 14 (సూర్యసేన ప్రతినిధి): జమ్ముకాశ్మీర్ లోని పహల్గాం ఉగ్రదాడిలో మరణించిన హార్స్ రైడర్ సయ్యద్ ఆదిల్ హుస్సేన్ షా భార్య గుల్నాజ్ అక్తర్‌కు ప్రభుత్వ ఉద్యోగం కల్పించారు. ఉగ్రవాదులతో వీరోచితంగా పోరాడిన ఆదిల్ భార్యకు మత్స్య శాఖలో శాశ్వత ఉద్యోగం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో శనివారం అనంత్‌నాగ్ జిల్లా హపత్నార్ ప్రాంతంలోని హుస్సేన్ షా ఇంటికి వెళ్లి, ఆయన భార్య గుల్నాజ్ అక్తర్‌కు లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా నియామక లేఖను అందజేశారు. ఆదిల్ హుస్సేన్ షా పరాక్రమానికి ప్రభుత్వం తరపున కృతజ్ఞతగా ఉద్యోగం కల్పించినట్లు ఆయన తెలిపారు. కాగా, పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనకు ప్రతీకారంగా భారత్.. ఆపరేషన్ సిందూరు పేరుతో పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ ప్రాంతంలో ఉన్న ఉగ్రస్థావరాలపై దాడులు చేసింది. ఈ దాడుల్లో కీలక ఉగ్రవాదులతో సహా మొత్తం 100 మంది మృతి చెందినట్లు భారత సైన్యం వెల్లడించింది.

## సూర్యసేన

మా అక్షరం ప్రజల మార్పు కోసం తెలుగు దిన పత్రిక

ద్వితీయ వార్షికోత్సవ

## శుభాకాంక్షలు

సూర్య భగవానుడి ఆశీస్సులతో 2023లో ప్రారంభమై నేడు సూర్యసేన తెలుగు దినపత్రిక అక్షర కిరణాలై ప్రజల జీవితాలలో వెలుగు రేఖలై ప్రకాశిస్తూ అనునిత్యం ప్రజల మార్పు కోసం తపిస్తూ... ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ రెండు వసంతాలు పూర్తి చేసుకొని మూడో వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా నాటి నుండి నేటి వరకు ఎలాంటి లాభాపేక్ష లేకుండా నిస్వార్థమైన సేవలందిస్తున్న.... మీ, మా, మనందరి సూర్యసేన దిన పత్రికకు ప్రకటనలు ఇచ్చి పత్రిక అభివృద్ధికి తోడ్పాటును అందిస్తారని ఆశిస్తూ.. నిండు మనసుతో అశేష ప్రజానీకం దీవించాలని కోరుకుంటూ... ఇవే మా హృదయ సుమాంజనులు....



ఇట్లు

సూర్యసేన తెలుగు దినపత్రిక ఎడిటర్

మీ... పాల్వాయి జానయ్య M.A., MCJ

# తెలంగాణకు అన్యాయం.. ఎపి జల దోపిడికి బిజెపి పూర్తి మద్దతు: హరీష్ రావు

హైదరాబాద్, జూన్, 14 (సూర్యసేన ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ జల దోపిడికి పాల్పడుతోందని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు. బనకచర్ల ప్రాజెక్టు ద్వారా ఎపి నీటిని తరలించేందుకు ప్రయత్నిస్తుంటే.. కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణ బిజెపి నేతలు ఏం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం తెలంగాణ భవన్ లో బనకచర్ల ప్రాజెక్టుపై హరీష్ రావు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్, బిజెపి పార్టీలు తెలంగాణకు తీవ్ర అన్యాయం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. ఎపి జల దోపిడికి బిజెపికి పూర్తి మద్దతు తెలుపుతుందన్నారు. న్యాయబద్ధంగా రెండు రాష్ట్రాలకు కేంద్రం నీళ్లు పంచాలని.. కానీ ఎపికి బిజెపి మద్దతు తెలుపుతుందని చెప్పారు. పునర్విభజన చట్టంలోని నిబంధనలను ఏపీ ప్రభుత్వం తుంగలో తొక్కుతుంటే నియంత్రించాల్సిన కేంద్రం.. నిధులిస్తూ తెలంగాణకు ద్రోహం చేస్తుందని హరీష్ రావు మండిపడ్డారు. రాష్ట్రం నుండి ఉన్న ఇద్దరు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డికి, బండి సంజయ్.. ప్రధాన మంత్రితో మాట్లాడి ఎపి నిర్మిస్తున్న అక్రమ ప్రాజెక్టును అడ్డుకోవాలని బిఆర్ఎస్ డిమాండ్ చేస్తుందని అన్నారు. ఎపి జల దోపిడిపై కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అఖిల పక్ష సమావేశం నిర్వహించాలన్నారు. అసెంబ్లీలో ప్రత్యేక సమావేశం నిర్వహించి బనకచర్లను వ్యతిరేకిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని.. లేకపోతే, బిఆర్ఎస్ ప్రజా పోరాటానికి, న్యాయ పోరాటానికి శ్రీకారం చుడుతుందని హరీష్ రావు అన్నారు.

## విమాన ప్రమాదం.. ఎయిర్ ఇండియా కీలక నిర్ణయం



అహ్మదాబాద్ లో జరిగిన ఘోర విమాన ప్రమాద ఘటన నేపథ్యంలో ఎయిర్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. AI-171 నంబర్‌ను నిలిపివేయాలని నిర్ణయించింది. విమాన ప్రమాద మృతులకు గౌరవార్థంగా ఈ నెంబర్ ను నిలిపివేస్తున్నట్లు ఎయిర్ ఇండియా శనివారం ప్రకటించింది. AI-171 స్థానంలో AI-159నెంబర్ విమానం అహ్మదాబాద్–లండన్ మధ్య సేవలందించనుందని తెలిపింది. కాగా, గురువారం అహ్మదాబాద్‌లో జరిగిన విషాదకరమైన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో మృతుల సంఖ్య 270కి పెరిగిందని వైద్యులు తెలిపారు. లండన్‌లోని గాట్విక్ విమానాశ్రయానికి వెళ్తున్న విమానం AI 171 గురువారం మధ్యాహ్నం అహ్మదాబాద్ విమానాశ్రయం నుండి బయలుదేరిన నిమిషాలకే BJ మెడికల్ హాస్టల్ భవనాన్ని ఢీకొట్టిన సంగతి తెలిసిందే.

## బ్లాక్ బాక్స్‌లో ఏముందో...

# తెలుసుకునేందుకు ఎదురుచూస్తున్నాం

1వ పేజీ తరువాయి

అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం తర్వాత తన మొదటి బ్రీఫింగ్‌లో నాయుడు మాట్లాడుతూ, భారత విమాన సముదాయంలో 34 బోయింగ్ 787 సిరీస్ విమానాలు ఉన్నాయని, వాటిలో 8 విమానాలను వెంటనే తనిఖీ చేయడం ఇప్పటికే అత్యవసరమని అన్నారు. "దేశంలో మాకు చాలా కఠినమైన భద్రతా ప్రమాణాలు ఉన్నాయి... సంఘటన జరిగినప్పుడు, బోయింగ్ 787 సిరీస్‌పై విస్తృత నిఘా వేయాల్సిన అవసరం ఉందని కూడా మేము భావించాము. 787 విమానాల కోసం విస్తరించిన నిఘా చేయాలని %ణ+జూ% కూడా ఆదేశించింది. ఈ రోజు మన భారతీయ విమాన సముదాయంలో 34 ఉన్నాయి. 8 విమానాలను ఇప్పటికే తనిఖీ చేశామని మరియు తక్షణ అత్యవసరంగా, అవన్నీ పూర్తి చేయబోతున్నామని నేను నమ్ముతున్నాను."
పౌర విమానయాన మంత్రి నాయుడు విమాన ప్రమాద దర్యాప్తు బ్యూరో బృందం కూలిపోయిన 787-8 డ్రీమ్‌లైనర్ యొక్క బ్లాక్ బాక్స్‌ను డీకోడ్ చేస్తోందని పేర్కొన్నారు. బ్లాక్ బాక్స్‌ను డీకోడ్ చేయడం వల్ల ప్రమాదానికి కొన్ని క్షణాల ముందు ఏమి జరిగిందో లోతైన అంతర్దృష్టి లభిస్తుందని AAIB విశ్వసిస్తుందని ఆయన అన్నారు. "బ్లాక్ బాక్స్ యొక్క ఈ డీకోడింగ్ క్రాష్ ప్రక్రియలో లేదా క్రాష్‌కు కొన్ని క్షణాల ముందు వాస్తవానికి ఏమి జరిగిందనే దానిపై లోతైన అంతర్దృష్టిని ఇస్తుందని ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో బృందం విశ్వసిస్తోంది. AAIB పూర్తి దర్యాప్తు చేసిన తర్వాత ఫలితాలు లేదా నివేదిక ఏమిటనే దాని కోసం మేము కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నాము" అని నాయుడు అన్నారు. ప్రాణాలు కోల్పోయిన వ్యక్తుల కథలను వినడం చాలా హృదయ విదారకంగా ఉందని మంత్రి వ్యక్తం చేశారు. ప్రయాణీకుల కుటుంబాలకు అవసరమైన విధంగా సహాయం చేసే ప్రక్రియను సులభతరం చేయాలని కేంద్ర ప్రభుత్వం ఎయిర్ ఇండియాను ఆదేశించిందని ఆయన అన్నారు. "ప్రాణాలు కోల్పోయిన వ్యక్తుల కథలను చూడటం చాలా హృదయ విదారకంగా ఉంది... ప్రయాణీకుల కుటుంబాలకు అవసరమైన విధంగా సహాయం చేసే ప్రక్రియను సులభతరం చేయాలని మేము ఎయిర్ ఇండియాను ఆదేశించాము. మృతదేహాలను గుర్తించి సంబంధిత కుటుంబాలకు ఇవ్వడానికి DNA పరీక్ష కూడా ఒక వైపు జరుగుతోంది. గుజరాత్ ప్రభుత్వం దానితో సమన్వయం చేసుకుంటోంది." గురువారం విమానాశ్రయం నుండి బయలుదేరిన కేవలం ఒక నిమిషం తర్వాత ఎయిర్ ఇండియా విమానం AI171 అహ్మదాబాద్‌లోని ఒక వైద్య కళాశాల సముదాయంలోకి కూలిపోయింది. విమాన ప్రమాదంలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ, 53 మంది బ్రిటిష్ జాతీయులు, 1 కెనడియన్ జాతీయుడు, 7 మంది పోర్చుగీస్ జాతీయులు సహా 169 మంది భారతీయులు మరణించారని ఎయిర్ ఇండియా ధృవీకరించింది. ప్రమాదం నుండి ఒక వ్యక్తి ప్రాణాలతో బయటపడ్డాడు మరియు ప్రస్తుతం వైద్య పరిశీలనలో ఉన్నాడు.

## నియోజకవర్గంలో ఇసుక దందా బంద్ : మంత్రి వివేక్



**చెన్నూర్:** మంచిర్యాల జిల్లా చెన్నూర్ నియోజకవర్గంలో అక్రమంగా కొనసాగుతున్న ఇసుక దందాలను వెంటనే నిలిపి వేయాలని కార్మిక, ఉపాధి, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి హుకుం జారీ చేశారు. చెన్నూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామి మంత్రిగా పదవీ బాధ్యతలు తీసుకున్న తర్వాత మొదటిసారిగా శనివారం మధ్యాహ్నం నియోజకవర్గంలోని ఇందారం చేరుకున్నారు. మంత్రికి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఇందారం, రసూలపల్లి, జైపూర్, భీమారంలో కార్నర్ మీటింగ్ లో మంత్రి మాట్లాడుతూ%ౌ% రాష్ట్ర ప్రభుత్వం తనపై నమ్మకంతో మైనింగ్, కార్మిక మంత్రి పదవులను అప్పగించిందని, ఆ శాఖలకు న్యాయం చేయాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. తన ఇలాఖలో ఎలాంటి అక్రమ దందాలు సాగనివ్వనని ఇది తన హెచ్చరిక అని అన్నారు. ఎలాంటి అక్రమాలు జరిగినా పోలీసులు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిజాయితీగా పని చేస్తూ ప్రజలకు సేవకులుగా ఉందామని నాయకులకు పిలుపునిచ్చారు. తొలిసారి నియోజకవర్గానికి వచ్చిన మంత్రికి నాయకులు కార్యకర్తలు, ఘనంగా స్వాగతిస్తూ భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.

# హాలీవుడ్‌ను తీసుకురండి

1వ పేజీ తరువాయి

అలాంటి తెలుగు సినిమాకు హైదరాబాద్ వేదిక కావడం గర్వంగా ఉందని అన్నారు. చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, వెంకటే శ్, పవన్ కల్యాణ్, మహేశ్ బాబు, అల్లు అర్జున్ వంటి నటులు వారి వారి స్థాయిలో తెలుగు సినిమా స్థాయిని పెంచారని చెప్పా రు. సినిమా పరిశ్రమను కాంగ్రెస్ ప్రభు త్వం ఎప్పుడూ గౌరవిస్తుందని, ఏం కావాలన్నా ఇస్తామని అన్నారు. తెలంగాణ గద్ద ర్ అవార్డుల ప్రధానోత్సవం శనివారం హై టెక్స్‌లో ఘనంగా జరిగింది. సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క ము ఖ్య అతిథులుగా హాజరై అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి,ఎఫ్‌డిసి చై ర్మన్, నిర్మాత దిల్‌రాజు, ఎఫ్‌డిసి ఎండి హ రీష్ జ్యోతి, సినీ ప్రముఖులు బాలకృష్ణ, అల్లు అర్జున్, విజయ దేవరకొండ, నాగ్ అశ్విన్, సుకుమార్, మణిరత్నం, సుహాసిని తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భం గా సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ, గద్దర్ అవార్డు అందుకున్న సినీ ప్రముఖులు అం దరికీ ఈ సందర్భంగా శుభాకాంక్షలు చె ప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం సినీ పరిశ్రమ ను గౌరవించి 1964లో నంది అవార్డులు ఇవ్వాలని నిర్ణయించిందని, ఆ అనవాయి తీ ఉమ్మడి రాష్ట్రంలో కొనసాగిందని అన్నా రు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పదేళ్ల తరువాత గద్దర్ పేరుతో అవార్డులు అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కొంత కఠినంగా కనిపించినా అది సినీ పరిశ్రమ అభివృద్ధి కోసమే అని చెప్పారు. ఎక్కువ తక్కువ అనే తేడాలు లేకుండా అందరినీ కడుపులో పెట్టుకుని చూసుకుంటుందని ఈ సందర్భంగా సినీ ప్రముఖులకు సిఎం రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. తాను మరో 22 ఏండ్లు క్రియాశీల రాజకీయాల్లో ఉంటానని, సినీ పరిశ్రమకు ఏం కావాలో తనకు చెబితే ఇస్తానని అన్నారు.తాను ఏ హోదాలో ఉన్నా సినీ పరిశ్రమ అభివృద్ధికి సహకరిస్తానని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సినీ పరిశ్రమకు అండగా ఉంటుందని, ఐటీ పరిశ్రమలాగే సినీ పరిశ్రమను ప్రోత్సహిస్తామని వెల్లడించారు. 2047 విజన్ డాక్యుమెంట్‌లో సినీ పరిశ్రమ అభివృద్ధికి ఒక అధ్యాయం ఉంటుందని ప్రకటించారు. 2047 నాటికి రాష్ట్ర ఏకానమీని 3 మిలియన్ డాలర్లకు చేరుస్తామని తెలిపారు.

**గద్దరన్న అంటే ఒక విప్లవం.. ఒక వేగుచుక్క**

గద్దరన్న అంటే ఒక విప్లవం.. ఒక వేగుచుక్క అని సిఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. గద్దరన్న తమకు ఒక స్ఫూర్తి అని వ్యాఖ్యానించారు. తెలిపారు. గద్దర్ అంటే చైతన్యం, గద్దర్ అంటే విప్లవం, గద్దర్ అంటే మార్పు అని, ఆయన స్ఫూర్తితోనే తాము పోరాటాలు చేశామని తెలిపారు. అలాంటి గొప్ప వ్యక్తి పేరు మీద అవార్డులు ఇవ్వడానికి తాము గర్వంగా ఫీలవుతున్నామని చెప్పారు. తెలంగాణ అభివృద్ధికి సినీ పెద్దల అందరి సహకారం ఉండాలని కోరారు. తెలంగాణ అభివృద్ధిలో గద్దరన్న స్ఫూర్తి ఉంటుందని చెప్పారు. సినీ అవార్డులు ఇస్తే బాగుందని నిర్మాత దిల్ రాజు ముందుగా ప్రతిపాదించారని తెలిపారు. తెలంగాణ ఏర్పడ్డ నాటి నుంచి విడుదలైన అన్ని సినిమాలకు అవార్డులు ఇస్తున్నట్లు చెప్పారు. ఇంత మంచి కార్యక్రమానికి సహకరించిన అందరికీ సిఎం ధన్యవాదాలు తెలిపారు.

# వచ్చే ఎన్నికల్లో బిసి సిఎం ఖాయం

హైదరాబాద్/నాంపల్లి, జూన్ 14 (సూర్య సేన) : వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో బిసి ముఖ్యమంత్రి కావడం ఖాయమని పిసిసి అధ్యక్షుడు, శాసనమండలి సభ్యుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. పార్టీలకు అతీతంగా బిసిలు ఏకం కావాల్సిన అవసరం ఎంతైన ఉందని అయన పిలుపునిచ్చారు. శనివారం నాంపల్లి సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో మధ్యప్రదేశ్ ఐఎఎస్ అధికారి (ప్రిన్సిపల్ సెక్రెటరీ) పరికిపండ్ల నరహరి, అడ్వకేట్ పృద్వీరాజ్‌సింగ్ పరమాల్ రచించిన "ఓబిసిల పోరుబాట" పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ బిసిల్లో ఐక్యత లోపించిందని, రాష్ట్రంలో కులగణన తర్వాత మెజారిటీగా ఉన్న బిసిలు ఒకతాటిపైకి వచ్చి పార్టీలకు అతీతంగా ఐక్యంగా పనిచేయాలని కోరారు. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని కేంద్రం తీసుకున్న నిర్ణయం కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయంగా ఆయన అభివర్ణించారు.

లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో పకడ్బందీగా నిర్వహించిన కులగణనతో దేశానికి తెలంగాణ దిక్సూచిగా మారిందన్నారు. ఇప్పటి వరకు రాజకీయపార్టీలు చాలా వరకు బిసిలను ఓటు బ్యాంకుగానే చూశారు, కులగణన తర్వాత మా వాటా మాకు కావాలి అనే స్థాయికి బిసిలు ఎదిగారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గారి సమక్షంలో రాష్ట్రంలో జరిగిన కులాల సర్వేపై దేశ వ్యాప్తంగా ఉన్న 450 పైగా కాంగ్రెస్ ప్రతినిధులకు తాను పవర్ పాయింట్ ప్రజంటేషన్(పిపిపి) ఇచ్చి సమగ్రంగా వెల్లడించినట్లు చెప్పారు.

కామారెడ్డి డిక్లరేషన్ అనుగుణంగా బిసిలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42శాతం రిజర్వేషన్లకు కాంగ్రెస్ ప్రభుత్వం చట్ట బద్దత కల్పిస్తుందని, పార్టీ నేత రాహుల్ గాంధీ ఆశయం మేరకు కుల సర్వేను శాస్త్రీయ బద్దంగా నిర్వహించారని తెలిపారు.

పోరాడితే వచ్చేవి హక్కులు : ఈటల




అడుక్కుంటే వచ్చేది కాయో, పండు కానీ పోరాడితే మాత్రం వచ్చేది మాత్రం హక్కులు, అధికారం అని మల్కాజిగిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్ తెలిపారు. అణిచివేతకు గురైన వారు మాత్రమే సంఘాలు ఏర్పాటు చేసుకుని తమ హక్కులు కోరుతారు, అలాంటి వారే పుస్తకాలు రాస్తారు, ఉద్యమాలు చేస్తారని చెప్పారు. రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ రాజ్యం, రాజ్యాంగం ఎవరి చేతిలో ఉందనే దానిమీద ఆధారపడే రేపటి ఫలితాలు ఉంటాయని చెప్పిన విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలన్నారు. ఇంజనీరింగ్, ఐఏఎస్, డాక్టర్ ఏది కావాలన్నా మెరిట్ ఉండాలి కానీ, రాజకీయ నాయకులకు కూడా మెరిట్ ఉండాలనేది తన అభిప్రాయమన్నారు. అదికూడారాజ్యాంగ స్ఫూర్తిని సమగ్రంగా అర్థం చేసుకునే మెరిట్ కావాలి. ఒకప్పుడు విద్యార్థి సంఘాలు ఉండేవి కానీ, ఈ రోజుల్లో విద్యార్థులు కంప్యూటర్ మైకంలో పడుతున్నారన్నారు. వారిలో సామాజిక స్పృహ తగ్గిపోతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బిసిలు హక్కుల కోసం ఉద్యమించాలి: నరహరి

బిసిల్లో ఆత్మ న్యూనత భావం పెరిగిపోతోందని, ఓబిసి సమాజానికి సరైన దిశ నిర్దేశం చేయాల్సిన అవసరం ఎతైన ఉందని ఓబిసిల పోరుబాట పుస్తక రచయిత, మధ్యప్రదేశ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ పి.నరహరి పిలుపు ఇచ్చారు. బిసిలందరూ తమ కులాలను పక్కనపెట్టి సంఘటితంగా బిసి హక్కుల కోసం ఉద్యమించాలని, సంఘటిత శక్తిగా దృమిస్తే దానంతట అదే సామాజిక న్యాయం జరుగుతుందన్నారు.

## ప్రతిఘటిస్తున్నది మేము...

# సాగిలపడింది మీరు

1వ పేజీ తరువాయి

ఏపి ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న గోదావరి బనకచర్ల లింక్ ప్రాజెక్టు ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం తిరస్కరించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శనివారం దీనికి సంబంధించిన లేఖలను మీడియాకు విడుదల చేశారు. శుక్రవారం ఆయన రాసిన లేఖలో ఏపి ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించిన డీటెయిల్ ప్రాజెక్టు రిపోర్ట్(డిపిఆర్) ను అడ్డుకోవడంతో పాటు ప్రాజెక్టు టెండర్లను కూడా నిలిపివేయాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఏపి ప్రభుత్వం దూకుడుచర్యలు తెలంగాణకు శరఘాతంగా మారుతున్నాయని, గోదావరి జలాల ఒప్పందాన్ని ఉల్లంఘించడమే అవుతుందన్నారు. గోదావరి జల వివాద ట్రిబ్యునల్ ను పరిగణనలోకి తీసుకోవడంతో పాటు ఏపి పునర్విభజన చట్టం ప్రకారం తెలంగాణాకు దక్కాల్సిన గోదావరి నదిజలాల వాటా హక్కును ప్రత్యక్షంగా దిక్కరించడమే అవుతుందని మంత్రి ఉత్తమ్ లేఖలో పేర్కొన్నారు. ఏపి ప్రభుత్వం డిటైల్ ప్రాజెక్టు రిపోర్ట్(డిపిఆర్) సమర్పించడం అంటే కేంద్ర జల వనరుల సంఘం ఆమోదించి నట్లు అవుతుందా అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లేఖలో సూటిగా ప్రశ్నించారు. ఏపి వెనుకబాటు తనాన్ని అడ్డు పెట్టుకుని బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణం కోసం కేంద్రంపై నిధుల కోసం వత్తిడి చేస్తూ కేంద్ర జలశక్తి మంత్రి పాటిల్, ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఏపి ముఖ్యమంత్రి లేఖ రాసిన ఉదంతాన్ని మంత్రి ఉత్తమ్ ప్రస్తావించారు. ఇరురాష్ట్రాల గోదావరి నదీజలాల వాటాల ఖరారు కోసం ఎదురుచూస్తున్న సమయంలో ఏపి ప్రభుత్వం కొత్త ప్రాజెక్టులను ఎలా ప్రతిపాదిస్తుందని మంత్రి ఉత్తమ్ ప్రశ్నించారు. బనకచర్ల–గోదావరి లింక్ ప్రాజెక్టును గట్టిగా ప్రతిఘటించిందే తమ ప్రభుత్వమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం మాజీ మంత్రి హరీష్ రావు ప్రకటనపై మంత్రి ఉత్తమ్ తీవ్రంగా స్పందించారు. బిఆర్ఎస్ ముఖ్యమంత్రి కెసిఆర్, ఏపి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిలు లోపాయకారికంగా కుదుర్చుకున్న ఒప్పందాలు తెలంగాణకు శాపంగా మారాయని విమర్శించారు. ఏపి సిఎం నిధుల కోసం రాసిన లేఖపై తాను జనవరి 22 న కేంద్రానికి రాసిన లేఖను మంత్రి ఉత్తమ్ ఉదహరించారు. అధికారికంగా ఉన్న అభ్యంతరాలను లేవనెత్తుతూనే జూన్ 13 నాటి పి.ఎఫ్.ఆర్ లను తిరస్కరించడంతో పాటు డి.పి.ఆర్ ప్రతిపాదనలను నిలువరించి టెండర్ల ను రద్దు చేయాలని తాను డిమాండ్ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయ పోరాటానికి సిద్దంగా ఉందన్నారు.

**బిఆర్ఎస్ ఉదాసీనతే కారణం**

తెలంగాణా నీటి హక్కుల అంశంలో ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఉదాసీనతే కారణమని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆరోపించారు. గత ప్రభుత్వంలో చేసుకున్న నీటి కేటాయింపులతోనే తెలంగాణ హక్కులకు భంగం వాటిల్లిందన్నారు. వాస్తవానికి కృష్ణా నదీ జలాల్లో తెలంగాణ వాటా 724 టిఎంసిలు ఉండగా 290 టిఎంసిలకు కుదించి ఏపి ప్రభుత్వానికి 512టిఎంసిల నీటిని అప్పగించిన ఘనత బి.ఆర్.ఎస్ పాలకులది అని ఆయన విమర్శించారు. వారు తీసుకున్న నిర్ణయంతోనే ఈనాడు రాష్ట్రంలో నీటి సంక్షోభానికి కారణంగా మారిందన్నారు. మచ్చుమర్రి, మాల్యాల ప్రాజెక్టులకు అక్రమంగా నీటిని తరలిస్తున్న సమయంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం టెండర్ల ప్రక్రియ సాగుతుంటే బిఆర్ఎస్ ప్రభుత్వం ఎపెక్స్ కౌన్సిల్ ను ఎందుకు ఆశ్రయించ లేదని మంత్రి ఉత్తమ్ ప్రశ్నించారు.

2nd ANNIVERSARY

## నీట్ లో కాకతీయ హై స్కూల్ పూర్వ విద్యార్థికి ఆలిండియా 20వ ర్యాంకు

### - హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థికి అభినందనలు తెలిపిన పాఠశాల యాజమాన్యం

**సూర్యాపేట, జూన్ 14 (సూర్య సేన) :** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కాకతీయ హై స్కూల్ పూర్వ విద్యార్థి డి.జాన్వేష్ శనివారం విడుదలైన నీట్ 2025 ఫలితాలలో ఆల్ ఇండియా 20వ ర్యాంకు సాధించినట్లు పాఠశాల చైర్మన్ గుండా హరి నారాయణ, ప్రిన్సిపల్ గాలి రమేష్ లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ పాఠశాలలో పదవ తరగతి వరకు విద్యను అభ్యసించిన డి.జాన్వేష్ నీట్ ఫలితాలలో ఆల్ ఇండియా 20వ ర్యాంకు సాధించడం గర్వకారణం అన్నారు. నీట్ 2025లో 720 మార్కులకు గాను జాన్వేష్ 584 మార్కులు సాధించి జనరల్ లో 2982వ ర్యాంకు, కేటగిరి లో ఆల్ ఇండియా 20వ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. అత్యుత్తమ ప్రతిభ కనపరిచి ర్యాంకు సాధించిన విద్యార్థి జాన్వేష్ ను పాఠశాల చైర్మన్ గుండా హరి నారాయణ, ప్రిన్సిపాల్ గాలి రమేష్ తో పాటు అధ్యాపక బృందం అభినందించారు.



## లోక్ అదాలత్ లో 791 కేసుల పరిష్కారం

**హుజూర్నగర్ ప్రతినిధి, జూన్ 14 (సూర్య సేన) :** స్థానిక న్యాయస్థానాల ప్రాంగణంలో శనివారం జరిగిన జాతీయ మెగా లోక్ అదాలత్ లో 791 కేసులు పరిష్కరించినట్లు ఇన్ చార్జ్ జూనియర్ సివిల్ జడ్జి భవ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో 06 సివిల్ కేసులు ఉండగా 785 క్రిమినల్ కేసులు ఉన్నట్లు ఆమె తెలిపారు. వివిధ కేసులలో తమ తమ నేరాలను అంగీకరించిన కక్షిదారులకు 26, 07, 780/- రూపాయలను జరిమానాగా విధించి అట్టి పైకాన్ని ప్రభుత్వ ఖజానాకు జమ చేయాలని ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆమె పేర్కొన్నారు. లోక్ అదాలత్ సభ్యులు చల్లా కృష్ణయ్య, గొట్టే ప్రశాంత్, జుట్టు కొండ సత్యనారాయణ, బార్ అసోసియేషన్ కార్యదర్శి చనగాని యాదగిరి, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, ఎంఎస్ రాఘవరావు, రవికుమార్, సైదా హుస్సేన్, రామినేని వెంకటేష్, కొట్టు సురేష్, ఏజీపీలు శ్రీనివాసులు రేణుక దేవి, సురేష్ నాయక్, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, పోలీసులు, న్యాయశాఖ సిబ్బంది, జూనియర్, సీనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కనకదుర్గ, అంకాలమ్మ, పోతురాజుల దేవాలయం తృతీయ వార్షికోత్సవం




**గరిడేపల్లి ప్రతినిధి, జూన్ 14 (సూర్య సేన) :** గరిడేపల్లి మండలం కోనాయి గూడెం గ్రామంలో శ్రీ కనకదుర్గ, అంకాలమ్మ, పోతురాజుల దేవాలయం తృతీయ వార్షికోత్సవం కనుల పండుగ శనివారం నిర్వహించినైనది, ఉదయం సుప్రభాత సేవ గణపతి పూజ, పుణ్యాహవాచనం, మండపారాధన, అమ్మవార్లకు శ్రీ, దుర్గ సూక్తములచే అభిషేకము పుష్పార్చన, నీరాజనం, మంత్రపుష్పం నిర్వహించనైనది ఇట్టి కార్యక్రమంలో మహిళా భక్తులు బోనాలతో దేవాలయ ప్రాంగణానికి విచ్చేసి బోనాలు మొక్కులు చెల్లించారు ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి దంపతులు దేవాలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు యువకులు మహిళలు పిల్లలు పాల్గొన్నారు రాయప్రోలు శ్రీరామయ్య శర్మ , అన్నంబోట్ల ప్రణయ్ కుమార్ శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## వైశ్య సోదర సోదరీమణులకు ఆహ్వానం

**సూర్యాపేట టౌన్, జూన్ 14 (సూర్య సేన) :** నేడు (ఆదివారం) ఉదయం కోదాడ లో జరిగే సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం నకు వెళుటకు జిల్లా రాజకీయ విభాగం చైర్మెన్ కక్కిరేణి శ్రీనివాస్ లి సూర్యాపేట నుండి ఎక్స్ప్రెస్ బస్ ఏర్పాటు చేసినారు, కావున ఆర్య వైశ్య మిత్రులు స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం వద్దకు 8.30 వరకు విచ్చేయగలరు, ఉదయం 8.00 అల్పాహారం చేసి బయలు దేరుటకు శ్రీనివాస్ ఏర్పాట్లు చేసినారు, ఇట్టి బస్సును ప్రముఖ పారిశ్రామికవేత్త లిమీలా మహాదేవ్ జెండా ఊపి ప్రారంభించెదరు , కావున ఆర్య వైశ్య సోదర సోదరీమణులు సకాలమునకు విచ్చేయగలరు.

## జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రమాణ స్వీకారం మహోత్సవాన్ని విజయవంతం చేయండి



**భానుపురి, జూన్ 14 (సూర్య సేన) :** సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రమాణ స్వీకార మహోత్సవానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆర్యవైశ్యులంతా విచ్చేసి విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కౌన్సిల్ సభ్యులు బండారు రాజా తెలిపారు. శనివారం ప్రమాణ స్వీకార మహోత్సవ మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ సూర్యాపేట జిల్లా కేంద్రంలో పలువురు ఆర్యవైశ్యులకు జిల్లా కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్ తో కలిసి ప్రమాణ స్వీకారం కరపత్రాలను అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల 15న కోదాడలోని గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ లో ఉదయం 10 గంటలకు ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమాన్ని కన్నుల పండుగ నిర్వహించుటకు అన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ప్రమాణ స్వీకార మహోత్సవానికి రాష్ట్ర మంత్రులతో పాటు రాష్ట్ర ఆర్యవైశ్య మహా సభ నాయకులు విచ్చేస్తున్నందున ఆర్యవైశ్యుల ఐక్యత చాటుటకు పెద్ద ఎత్తున తరలి రావాలనిపిలుపునిచ్చారు.గుడికైన,బడికైన,సమాజ సేవకైన ఆర్యవైశ్యులే ముందుంటారనీ,మన ఆర్యవైశ్యుల ఐక్యత ను నిరూపించుటకు ఎన్ని పనులు ఉన్న ఒక్క రోజు వాయిదా వేసుకొని మన సత్తా ఏమిటో చూపాలన్నారు.ఎక్కువగా వ్యాపారాలు చేస్తూ ప్రభుత్వ ఖజానా ఆదాయం సమకూర్చి ఆర్యవైశ్యులు రాజకీయంగా ముందుకు సాగలేకపోతున్నారని, అన్ని రంగాల్లో ఆర్యవైశ్యులు తమ సత్తా చాటాలంటే మన ఐక్యతను చాటి చూపాల్సిన అవసరం ఉందన్నారు. దేవాలయాలు అభివృద్ధి జరగాలంటే ఆర్యవైశ్యుల పాత్ర ఎనలేనిదనీ, త్వరలో జరగబోవు దేవాలయ నామినేట్ పోస్టుల్లో ఆర్యవైశ్యులకే అధికంగా ప్రాముఖ్యత ఇవ్వాలన్నారు. ఊరువాడ ఏకమై మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు తప్పీ గాంధీ, నరేంద్రుని విద్యాసాగర్ రావు, గోపారపు రాజు, బచ్చు పురుషోత్తం, కొండ శ్రీనివాసరావు,నాయకులు బొల్లం సురేష్, ఉప్పలంచు కృష్ణ, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 16న జరిగే సిపిఎం మోతే మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

### - సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లిసైదులు



**మోతే ప్రతినిధి, జూన్ 14 (సూర్య సేన) :** జూన్16న మోతే మండలం విబలాపురం గ్రామంలో జరిగే సిపిఎం పార్టీ మోతే మండల రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టి పెల్లి సైదులు పిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలోని విబాలాపురం గ్రామంలో నిర్వహించిన సిపిఎం గ్రామ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోతెమండల వ్యాప్తంగా ఉన్న పార్టీ మండల కమిటీ సభ్యులకు, శాఖ కార్యదర్శిలకు, ప్రజా సంఘాల బాధ్యులకు, పార్టీ సభ్యులకు ఒక్కరోజు శిక్షణ ద్వారా రాజకీయ చైతన్యం కలిగించడంజరుగుతుందన్నారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ ప్రజలపై పెనుభారంమోపుతుందన్నారు. ఆదివాసి హక్కుల కోసం పోరాడుతున్నమావోయిస్టులను హతం చేస్తుందన్నారు. చర్చలకు సిద్ధమని చెప్పిన వినకుండా నరమేధాన్ని చేస్తుందన్నారు. మరోపక్క పాకిస్తాన్ తో చర్చలు జరుపుతూ కాల్పుల విరమణ ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం మరోపక్క ఈ దేశ పౌరులైన మావోయిస్టుల పై మారణ హోమం సృష్టిస్తుందన్నారు.

తెలంగాణ రాష్ట్రం సిద్ధించి 10 సంవత్సరాలు అవుతున్న భౌగోళిక తెలంగాణగా మాత్రమే అవతరించిందన్నారు. విద్య, వైద్యం, ఉద్యోగాలు, ఉపాధి నేటికీ తెలంగాణ ప్రజలకు అందలేదన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను నేటికీ అమలు చేయలేదని ఆరోపించారు. ఇచ్చిన హామీల అమలు కోసం ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి మూలుకూరి గోపాల్ రెడ్డి, శాఖ కార్యదర్శి నాగం మల్లయ్య, పార్టీ సభ్యులు ములుకూరి మణెమ్మ, నాగం వినోద, సాగర్ రెడ్డి, దోసల దామోదర్ రెడ్డి, జానీ తదితరులు పాల్గొన్నారు.

## 500 గ్రాములు గంజాయి పట్టివేత... ఐదుగురు నిందితులు అరెస్టు, రిమాండ్

**సూర్యాపేట / పెన్పహాడ్ క్రైమ్ జూన్ 14 (సూర్య సేన) :** ఐదుగురు వ్యక్తుల నుంచి 500 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపిన సంఘటన సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండలంలో జరిగింది. డిఎస్పి వి.ప్రసన్నకుమార్ విలేకరుల సమావేశంలో తెలిపిన వివరాల ప్రకారం...శనివారం ఉదయం 9 గంటల సమయంలో అనంతారం క్రాస్ రోడ్డు వద్ద పెన్ పహాడ్ ఎస్ఐ గోపికృష్ణ తన పోలీసు సిబ్బందితో వాహనాలను తనిఖీ చేస్తుండగా ఐదు బైకులపై ఐదుగురు వ్యక్తులు అతివేగంగా అనుమానాస్పదంగా దురాజ్ పల్లి వైపు వెళ్తున్నారు. ఎస్సై గోపికృష్ణ తన పోలీస్ సిబ్బందితో వారిని వెంటాడి చాలా చాకచక్యంతో వారిని పట్టుకున్నారు.దొరికినవారు పెన్ పహాడ్ మండలం మాచారం గ్రామంకు చెందిన బొమ్మకంటి గోపి, పేరం శ్రీకాంత్,పేరం శివ,పెన్ పహాడ్ కు చెందిన ఇంద్రవెల్లి జీవన్ కుమార్,నారాయణ గూడెం గ్రామానికి చెందిన పర్సనబోయిన రమేష్ లు ఉన్నారు. ప్రతి వ్యక్తి దగ్గర 100 గ్రాముల గంజాయి లభించింది.

వెంటనే వారిని అరెస్ట్ చేసి 500 గ్రాముల గంజాయిని 5 బైకులు,3 సెల్ ఫోన్లు స్వాధీన పరుచుకొని విచారించారు.బొమ్మ కంటి గోపి,పేరం శ్రీకాంత్ లు గత కొన్ని నెలల క్రితం ఒరిస్సాకు వెళ్లగా ఆ ఒరిస్సా సరిహద్దుల్లో గుర్తుతెలియని వ్యక్తులు గంజాయి అమ్ముతుండగా కొనుగోలు చేసుకుని దాచుకున్నట్లు వారు తెలిపినట్లు వారన్నారు. వీరిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపినట్లు ఆయన తెలిపారు.పెన్ పహాడ్ ఎస్ఐ గోపి కృష్ణను పోలీసు సిబ్బందిని డిఎస్పి ప్రసన్న కుమార్ అభినందించాడు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట రూరల్ సిఐ జి రాజశేఖర్, ఎస్సై గోపి కృష్ణ,పోలీస్ కానిస్టేబుల్స్ ప్రవీణ్,మహేష్,వంశీ, సైదులు,రమేష్,లింగరాజు పాల్గొన్నారు.




## నీట్ -2025 లో జయ జూనియర్ కళాశాల విజయభేరి




**సూర్యాపేట టౌన్, జూన్ 14 (సూర్య సేన) :** జయ జూనియర్ కళాశాల బై.పి.సి విద్యార్థులు నీట్-2025 ఫలితాలలో జాతీయ ర్యాంకులు సాధించి ముగ్గురు విద్యార్థులు మెడికల్ సీట్లు పొందారని కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ తెలిపారు. శనివారం ప్రకటించిన నీట్-2025 రిజల్ట్స్ ద్వారా వి.నీతు22360, అవనీష్ 31548, డి.వంశీ 80101, జి.రాహుల్ 155808, టి.తరుణ్ -161298 జాతీయ ర్యాంకులు సాధించారు. కళాశాలలో నీట్ (ప్రోగ్రామ్‌లో పాల్గొన్న 18 మంది విద్యారులలో ఐదుగురు విద్యార్థులు మెడికల్ సీట్లు పొందగలరని సంతోషం వ్యక్తం చేశారు. ప్రతిభను కనబరచిన విద్యార్థిని విద్యార్థులను, కృషి చేసిన అధ్యాపక బృందాన్ని, సహకారం అందించిన తల్లిదండ్రులను కళాశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్, డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మ లు అభినందించారు.

## పారిశుద్ధ్యం పరిశుభ్రత

**హుజూర్నగర్ ప్రతినిధి, జూన్ 14 (సూర్య సేన) :** పారిశుద్ధ్యం పరిశుభ్రత 100 రోజుల కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తున్న మున్సిపల్ అధికారుల కి అభినందనలు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి సహాయ సహకారాలతో హుజూర్నగర్ మున్సిపాలిటీలో అన్ని విభాగాలు సమన్వయంతో ప్రజలకు అందుబాటులో ఉండడం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నటువంటి పారిశుద్ధ కార్యక్రమం హుజూర్ నగర్ మున్సిపాలిటీలో అన్ని వార్డులలో వంద రోజులు ప్రజలకి అవగాహన కల్పిస్తూ రానున్న వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని పట్టణంలోని అన్ని వార్డులతో పాటుగా మూడో వార్డులో ఎన్జీవోస్ కాలనీ, గణేష్ నగర్,చైతన్య కాలనీలలో మురికి కాలువల్ని శుభ్రపరుస్తూ అలాగే క్రిమి కీటకాలు,దోమల నివారణకి పిచ్చి చెట్లు తొలగించి ఫాగింగ్ చేపిస్తున్నటువంటి అధికారులకి అభినందనలు తెలియజేసి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి ఈ కార్యక్రమంలో సాయంత్రం ఇన్స్పెక్టర్ అశోక్ , వార్డ్ ఆఫీసర్ అశోక్ గారు, జవాన్ వెంకటేశ్వర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## మహిళలకు అండగా సఖి కేంద్రం



**సూర్యాపేట టౌన్, జూన్ 14 (సూర్య సేన) :** మహిళల రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని సఖి కేంద్రాల ద్వారా బాధిత స్త్రీలకు అండగా నిలుస్తుందని సూర్యాపేట సఖి కేంద్రం కేస్ వర్కర్ పి. భవాని తెలిపారు సూర్యాపేట మండల పరిధిలోని శనివారం ఎండ్లపల్లి , రామారం, రత్నపురం, ఉపాధి హామీ కూలీలకు సఖి కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గృహహింస, వరకట్నం, ప్రజలు పనిచేసే చోట లైంగిక వేధింపులు, ఆడపిల్లల అమ్మకం, ఆడపిల్లల అక్రమ రవాణా, ఇతరుల నుంచి సమస్యలు ఎదుర్కొనే అతివలు, బాలికలకు భరోసా కల్పిస్తున్నామని కౌన్సిలింగ్ నిర్వహిస్తూ అవసరమైన వారికి పోలీసుల సేవలు, న్యాయపరమైన సేవలు ఉచితంగా అందిస్తూ కష్టాల కడలి నుంచి ఒడ్డుకు చేరుస్తున్నామని మహిళలకు ఏ కష్టం వచ్చినా హెల్ప్ లైన్ నెంబర్ 181 కు కాల్ చేసి సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ నిర్వాహకులు, కూలీలు పాల్గొన్నారు.

## రైతు భరోసాకు దరఖాస్తుల స్వీకరణ

**గరిడేపల్లి ప్రతినిధి, జూన్ 14 (సూర్య సేన) :** నూతనంగా పట్టాలు అయిన రైతులు (05 06 - 2025 లోపు) రైతు భరోసా పథకం కోసం దరఖాస్తు చేసుకోవా లని ఏవో ప్రీతం కుమార్ శనివారం ఓప్రకటనలో తెలిపారు. భూమి పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా పుస్తకం నకలు ప్రతులను దరఖాస్తుతో జతపరిచి ఆయా గ్రామాల ఏఈవోలకు ఈనెల 20 వరకు అందజేయాలన్నారు.

## బడిబాట కార్యక్రమం విశేషస్పందన.....




**నేరేడుచర్ల ప్రతినిధి, జూన్ 14 (సూర్య సేన) :** పీఎంశ్రీ జిల్లాపరిషత్ఉన్నతపాఠశాల నేరేడుచర్ల ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమానికి విశేషస్పందన ప్రధానోపాధ్యాయులు బట్టు మధు నేతృత్వంలో 9వ రోజు కొనసాగుతున్న బడిబాట కార్యక్రమానికి మంచిస్పందన లభిస్తూఉంది. అనుభవజ్ఞులు అంకితభావంకలిగిన ఉపాధ్యాయుల అత్యుత్తమ విద్యాబోధన ప్రభుత్వం కల్పిస్తున్న సకలసదుపాయాలు %ూజ% 100% ఫలితాలుసాధిస్తూ, క్రమశిక్షణ విలువలతో కూడినవిద్య అందిస్తున్న పీఎంశ్రీ జడ్పిహెచ్ఎస్ నేరేడుచర్లలో తమపిల్లలను చేర్పించాలని నేరేడుచర్ల పట్టణఆవాసప్రాంతాల్లోని తల్లిదండ్రులకు పాఠశాల కరపత్రాలు అందిస్తూ అవగాహనకల్పిస్తున్న బడిబాట కార్యక్రమానికి విశేషస్పందన లభిస్తూఉంది తమపిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పిస్తామంటూ తల్లిదండ్రులు ముందుకు వస్తుండడం ఆనందదాయకమని ఉపాధ్యాయులు అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రషీద్ ఖాన్, జానయ్య, చందమల్ల వెంకన్న, సిబ్బంది వెంకటేశ్వర్లు, మంగమ్మ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత..



**చౌటుప్పల్ ప్రతినిధి, జూన్ 14 (సూర్య సేన) :** చౌటుప్పల్ పట్టణ కేంద్రానికి చెందిన ఆర్టిఏ ఏజెంట్ ఎండి రహమాన్ గత కొన్ని రోజుల క్రితం అకాల మరణం చెందడంతో యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్టిఏ ఏజెంట్ల సంఘం ఆధ్వర్యంలో శనివారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని మరణించిన ఎండి రహమాన్ కుటుంబ సభ్యులకు 10,000/- రూపాయల ఆర్థిక సహాయం చేసి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు.

# పంచనరసింహక్షేత్రాల్లో ఒకటి... మట్టపల్లి

## - శ్రీ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానం

**- హుజూర్నగర్ పట్టణానికి 25 కిలోమీటర్ల దూరాన మఠంపల్లి మండలంలో కృష్ణానదీ తీర ప్రాంతాన వెలసిన పుణ్యక్షేత్రం**


**- ప్రతి సంవత్సరం ఫాల్గుణ మాసంలో మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించే ఉత్సవాలు, కళ్యాణం ప్రత్యేకం**

**- స్వామి, అమ్మవార్లకు పంచామృతాలతో అభిషేకం, పట్టు వస్త్రాలతో అలంకరణ ప్రత్యేక పూజలు**

**- ప్రశాంతమూర్తి పాదముల చెంత కృష్ణమ్మ పరవళ్ళు... భక్తులు స్నానమాడి 32 ప్రదక్షిణలు చేసి స్వామివారిని పూజిస్తే కోరిన కోరికలన్నీ నెరవేరుతాయని నమ్మకం**



"సూర్య సేన" తెలుగు దినపత్రిక ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా పాఠకులకు, శ్రీ లక్ష్మీనరసింహస్వామి ప్రశాంతమూర్తి భక్తులకు కోసం ఈ ఆదివారం ప్రత్యేక కథనం.....



తెలంగాణ రాష్ట్రం, సూర్యాపేట జిల్లా, మట్టపల్లి గ్రామంలో ఉన్న దేవాలయం రెండవ యాదగిరిగుట్టగా పేరొందింది. హుజూర్నగర్ పట్టణానికి 25 కిలోమీటర్ల దూరాన మఠంపల్లి మండలంలో కృష్ణానదీ తీర ప్రాంతమున వెలసిన పుణ్యక్షేత్రం మట్టపల్లి శ్రీ లక్ష్మీనృసింహ స్వామి దేవాలయం. ఇది పంచనరసింహక్షేత్రాల్లో ఒకటి. తంగెడ జనపదాన్ని పాలించిన అనుముల మాచిరెడ్డి ప్రభువుకు స్వప్నంలో సాక్షాత్కరించాడట. ఆదేశం మేరకు మాచిరెడ్డి నరసింహస్వామి విగ్రహాన్ని అన్వేషించి ఇక్కడ ఆలయాన్ని నిర్మించాడని ప్రతీతి. ఇక్కడ ఆలయంతో పాటు మనోహరమైన గుట్టపైన కొన్ని గుహలు ఉండడం చూడవచ్చు. ఈ గుహల్లో మహామునులు ఋషులు ఉ ండేవారట. ఇక్కడ ఒక గుహ నుండి వాడపల్లి క్షేత్రంవద్ద గల అగస్త్యేశ్వర స్వామి వారి ఆలయం వరకు సొరంగమార్గమున్నదని చెప్పబడుతోంది. పూర్వకాలంలో ఈ ఆలయంలో ఎండాకాలంలో మాత్రమే పూజలు నిర్వహించబడేవి. వర్షాకాలంలో కృష్ణానది ఉప్పొంగుట చేత ఆలయం మునిగిపోయేడిది. అయినా ఎండాకలంలో వెలిగించిన దీపాలు తిరిగి వానలు, నరద తగ్గి ఆలయం తెరచువరకు వెలుగుచుండేడి అని చెబుతారు. ఇక్కడ వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ప్రశాంతమూర్తి. ప్రతి ఏకాదశీ పర్వదినాన బ్రహ్మాండమైన జాతర జరిగి వేలాది భక్తులు స్వామివారిని సందర్శించుకొని పునీతులవడం గమనార్హం. స్వామివారి పాదముల చెంత పరవళ్ళు త్రొక్కు కృష్ణానదిలో భక్తులు స్నానమాడి స్వామివారిని పూజించడం కొనసాగుతున్న వరవడి. ఇక్కడ గుట్టపై ఉ ధృతముగా నున్న వృక్ష సంపద మూలంగా దేవాలయం పరిసరాలు ప్రశాంతపూరిత ఆహ్లాదముగా సందర్శించవలసినదేగాని వర్ణించనలవి కాదు. ఇక్కడ కేశవతీర్థ యతీంద్రుల ధ్యానమందిరం సందర్శనీయం. మట్టపల్లిలో 11 పగళ్లు, 11 రాత్రులు బస చేసి, ప్రతిసారీ కృష్ణా నదిలో స్నానం చేసి తడి బట్టలతో రోజుకు మూడుసార్లు 32 ప్రదక్షిణలు చేస్తే, నయం కాని వ్యాధులు నయమవుతాయని, దుష్టశక్తులు తరిమివేయబడతాయని మరియు అన్ని కోరికలు భగవంతునిచే నెరవేరుతాయని ఒక నమ్మకం ఉంది.

**మట్టపల్లి నరసింహ ఆలయం**

మట్టపల్లి, భారతదేశంలోని తెలంగాణ రాష్ట్రం ఉమ్మడి నల్గొండ జిల్లా, ప్రస్తుత సూర్యాపేట జిల్లాలోని హుజూర్నగర్ నియోజకవర్గం, కృష్ణా నది ఒడ్డున ఉంది.

**అధిష్టాన దేవతలు:**

**శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి, శ్రీ రాజ్యలక్ష్మి తాయర్ మరియు శ్రీ చెంచు లక్ష్మీ తాయర్**

**స్థల పురాణం (పురాణాలలోని ఆలయం):** ఈ మహా క్షేత్రం దట్టమైన మరియు అందమైన అడవి మధ్యలో ఉంది, ఇది సందర్శించే యాత్రికుల మనస్సులలో విస్మయం మరియు ప్రేరణను కలిగిస్తుంది. యాత్రికుల పట్టణానికి ఆనుకుని ఉన్న ఒక గుహలో, భగవంతుని ప్రతిమ అనాది కాలం నుండి కీర్తిని ప్రసరింపజేస్తోంది. శ్రీ భరద్వాజ మహర్షి ఈ దేవతను ప్రతిరోజూ అనేక మంది ఋషులతో కలిసి



పూజించేవారని పురాణాలు చెబుతున్నాయి. ఆ తెలియని కాలంలో, ఋషులు మరియు దేవతలు మాత్రమే గుహలో స్వయంగా వెల్లడించిన నరసింహ విగ్రహాలను పూజించగలిగారు. తరువాత ఈ లోక సంక్షేమాన్ని తమ హృదయంలో కలిగి ఉన్న ఋషులు, ఈ పవిత్ర స్థలాన్ని సామాన్యులకు తెరవాలని నిర్ణయించుకున్నారు. దానికి శుభ సమయం కలియుగంలో వచ్చింది. కృష్ణ నదికి అవతలి ఒడ్డున ఉన్న మట్టపల్లి నుండి 3 కి.మీ దూరంలో ఉన్న తంగెడ పాలకుడు భక్తుడు శ్రీ అనుమల మాచిరెడ్డికి కలలో ఈ దేవత వెల్లడైంది. కలియుగంలో మానవాళికి మంచి జరగడానికి మాచిరెడ్డి తన ప్రతిమను బహిర్గతం చేయాలని ప్రభువు కోరుకున్నాడు. రాజు తన పండితులతో కలిసి కృష్ణ నది ఒడ్డున ఉన్న అన్ని గుహలను భగవంతుడు ఆదేశించినట్లుగా వెతికాడు, కానీ దేవత ఎక్కడ ఉందో కనుక్కోలేకపోయాడు. విచారంగా మరియు నిరాశతో, అతను అడవిలో నిద్రపోయాడు. మళ్ళీ ప్రభువు అతని కలలో కనిపించి, ఒక గుహలోని ఆకుల వెనుక దాగి ఉన్న "ఆరే" చెట్టు దగ్గర నియమించబడిన ప్రదేశంలో మరింత వెతకమని ఆదేశించాడు. మేల్కొన్నప్పుడు, రాజు గుహను మరియు భగవంతుని ప్రతిమను కూర్చున్న భంగిమలో, తలపై శేషుని తలపాగాతో, శంఖ చక్ర గధతో పూర్తిగా అలంకరించబడి, పువ్వులు, పవిత్ర ఆకులు, పండ్లు మొదలైన వాటితో భగవంతుడిని క్రమం తప్పకుండా పూజిస్తున్నట్లుగా కనుగొన్నాడు. ఆనందంతో, రాజు మహా క్షేత్రాన్ని ప్రజలకు వెల్లడించి, ఒక ముఖాలయాన్ని నిర్మించాడు. గర్భగుడి తలుపు పైన ఒక రాతి ఉ ంది. దానిపై రెండు ఏనుగులు ఇరువైపులా తమ తొండాలను పైకి లేపుతున్న గజ లక్ష్మి శిల్పం ఉంది. గర్భగుడి ఒక గుహ. గర్భగృహం పైకప్పు ఒక పెద్ద రాతి. గర్భగృహం వెనుక భాగంలో ఉన్న ఒక రాతిపై భగవంతుడు తనను తాను వ్యక్తపరిచాడు. దానిపై మరొక శిల శేషుడి పడగలా విస్తరించి ఉంది. భగవంతుడు 1 అడుగు ఎత్తు ఉంటాడు. పద్మాసనంలో కూర్చుని, తన కుడి చేతిలో చక్రం మరియు ఎడమ చేతిలో శంఖం పట్టుకున్నాడు. ఆయన తన ఎడమ చేతిని ఎడమ మోకాలిపై ఉంచాడు మరియు ఆయన కుడి చేయి దిగువన కనిపించదు. భగవంతుని ఎడమ వైపున, మూడు నామాలు (తిరుమాన్), మరియు రెండు కళ్ళు అలంకరించబడ్డాయి, వీటిని భగవంతుని యొక్క తీవ్రమైన భక్తుడు ప్రహ్లాదుడి రూపంగా భావిస్తారు. భగవంతుని పాదాల వద్ద దాదాపు 1 అడుగు పొడవు గల ఒక చిన్న పొడవైన దీర్ఘచతురస్రాకార శిల ఉంది. ఆ శిల "చక్రి" అని చెప్పబడింది, అతను ప్రభువు యొక్క తీవ్రమైన భక్తుడు, అతను ముక్తి కోరినప్పుడు ముక్తి ఇవ్వబడలేదు ఎందుకంటే ప్రభువు తన నుండి వేరు కావడానికి ఇష్టపడలేదు. కాబట్టి అతన్ని శిల లాంటి



రూపంలోకి మార్చి గర్భగుడిలో ఉంచారు. ప్రతిరోజూ ఈ శిలకు కూడా అభిషేకం చేస్తారు. వ్యక్తమైన స్వామికి ఎడమ వైపున, 1.5 అడుగుల ఎత్తులో, కమలంపై కూర్చున్న భంగిమలో ఉన్న లక్ష్మీదేవి నల్లటి రాతి విగ్రహం ఉంది. ఆమె పై చేతుల్లో కమలం పువ్వులు పట్టుకుంది. ఆమె కుడి దిగువ చేయి అభయ భంగిమలో మరియు ఎడమ చేయి సుచి భంగిమలో ఉంది. లక్ష్మీదేవి విగ్రహం కింద, ఒక రాతిపై చెక్కబడిన లక్ష్మీదేవి మరొక విగ్రహం ఉంది. లక్ష్మీదేవి సందర్శకులకు కనిపించకపోవడంతో, భక్తుల 'దర్శనం' కోసం రాజ్యలక్ష్మి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. దీనిని 1975లో ప్రతిష్ఠించారు. ఆమె తన కుడి ఎగువ చేతిలో చక్రం మరియు ఎడమ చేతిలో శంఖాన్ని పట్టుకుంది. ఆమె కింది చేతుల్లో కమల మొగ్గలను పట్టుకుంది. ఆమె కూర్చున్న భంగిమలో ఉంది. ఆమె ఎత్తు 1.25 అడుగులు. ఆమె తలపై మకుట ధరించింది. ప్రధాన దేవత ముందు, దిగువ స్థాయిలో, స్వామివారి ఉత్సవ విగ్రహాలు ప్రతిష్ఠించబడ్డాయి. సుదర్శనుడు, నమ్మాళ్వార్ మరియు మరొక ఆళ్వార్ యొక్క రాగి చిత్రాలు కూడా ఉన్నాయి. గర్భగుడి కుడి వైపున, ఉత్తర ద్వారానికి దారితీసే విధంగా, పదకొండు ఆళ్వారుల నల్ల రాతి విగ్రహాలు ఉ న్నాయి, వాటిలో ఏడు పశ్చిమ దిశగా మరియు మిగిలిన నాలుగు తూర్పు దిశగా ఉన్నాయి. గుహలో కొంత దూరంలో ప్రభువు ఎడమ వైపున ఒక కందకం ఉంది, ఇది భూగర్భ మార్గం ద్వారా కృష్ణ నదికి దారితీస్తుందని నమ్ముతారు. గర్భగుడి పశ్చిమ దిశగా ఉంది వైకుంఠ ద్వారం (ఉత్తర ద్వారం), ఆలయానికి దక్షిణం వైపు ముఖంగా ఒక ప్రవేశ ద్వారం ఉంది. ప్రధాన ఆలయం వెలుపల కానీ ఆవరణ లోపల కృష్ణా నదికి దారితీసే మెట్ల సముదాయం ఉంది. ప్రతి శుక్రవారం సాయంత్రం 6 గంటలకు భక్తుల ఊరేగింపుతో ఆండాళ్ సేవ జరుగుతుంది. చైత్ర శుద్ధ దశమి నుండి ద్వాదశి వరకు 3 రోజుల పాటు భగవంతుని వార్షిక ఉత్సవానికి ముందుగా అధ్యయన ఉత్సవాలు జరుగుతాయి. వార్షిక పండుగ చైత్ర శుద్ధ త్రయోదశి నుండి బహుళ తదియ వరకు జరుపుకుంటారు. ఆలయంలో ఉగాది, శ్రీ రామ నవమి, శ్రీ నృసింహ జయంతి, శ్రీ కృష్ణ జయంతి, విజయ దశమి, వైకుంఠ ఏకాదశి, ధనుర్మాస ఆరాధన మరియు సంక్రాంతి వంటి పండుగలు జరుపుకుంటారు. బ్రహ్మోత్సవాలు, ముక్కోటి ఏకాదశి మరియు నృసింహ జయంతి సందర్భంగా, స్థానిక మరియు ఇతర ప్రాంతాల నుండి సుమారు 5000 మంది భక్తులు గుమిగూడతారు. ఈ రోజుల్లో, ఏకపాత్రాభినయం, నాటకాలు, నృత్యాలు, హరికథ, భజన మరియు పాటలు భక్తులకు వినోదాన్ని అందిస్తాయి. ఈ ఆలయం యొక్క ప్రత్యేకత ఏమిటంటే ఈ రోజుల్లో యాత్రికులందరికీ ఉచిత ఆహారాన్ని అందించబడుతుంది ఆలయాన్ని సందర్శించే భక్తులకు బ్రాహ్మణ చత్రాలు మరియు వైశ్య చత్రాలు ఉచితంగా ఇవ్వబడతాయి. అయితే చత్రం అథారిటీలకు నామమాత్రపు విరాళాలు అందించడం మంచిది. మట్టపల్లి చేరుకున్న తర్వాత, ఆహార అవసరాల కోసం బ్రాహ్మణ చత్రంకు తెలియజేయవచ్చు. ఇక్కడ కూడా ఉచితంగా ఆహారం అందించబడుతుంది. అయితే, భక్తులు తమ ఇష్టానుసారం ఖర్చుల కోసం నామమాత్రపు మొత్తాలను విరాళంగా ఇవ్వవచ్చు.

---

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి




**- మున్సిపల్ కమిషనర్ ..బి.శ్రీనివాస్**

సూర్యాపేట మున్సిపాలిటీ, జూన్ 14 (సూర్య సేన) : 100 రోజుల ప్రణాళికలో భాగంగా 13వ రోజు సూర్యాపేట పట్టణంలోని 13వ వార్డు గాంధీ నగర్ నందు సమావేశం నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని యెడల మరియు రానున్నవర్షా కాలం దృష్ట్యా వర్షపు,మురికి నీరు నిల్వ వున్నచో దోమలు పెరగడంతో పాటు సీజనల్ వ్యాధులుడెంగ్యూ,మలేరియా,టైఫాయిడ్ ఇతరత్ర వ్యాధులు ప్రబలి అనారోగ్య పరిస్థితులు వొచ్చునని అట్టి వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకొని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని,పట్టణ ప్రజలు తమ ఇండ్లలోని కూలర్లు,టైర్లు ,చెట్ల తొట్టిలలో మరియు నీరు నిల్వ వుండు ప్రాంతాలలో మురికినీరు నిల్వ లేకుండా మరియు అట్టి వాటిలో దోమలు వృద్ధి చెందకుండా చూసుకోవాలని అన్నారు,ఎప్పటి కప్పుడు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అన్నారు,రానున్న వర్షా కాలము దృష్ట్యా శిధిలావస్థలో ఉండి కూలిపోవడానికి సిద్ధంగా వున్న ఇండ్లలో ప్రజలు నివసించ కుండా సురక్షిత ప్రాంతాలకు వెళ్లి నివ సించాలి అని అన్నారు,.. అదే విధంగా గృహ,వాణిజ్య ,వ్యాపార సంస్థల వారు తమ ఇండ్ల లోని చెత్తను తడి ,పొడి,హానికర మయిన చెత్తను వేరుచేసి మున్సిపల్ వాహనాలకు ఇవ్వాలి అన్నారు,వీధులలో సంచరించు కుక్కల పట్ల జాగ్రత్తగా ఉండాలని పెంపుడు కుక్కల మెడకు బెల్ట్ లు, టీకాలు వేయించాలన్నారు, వార్డు లో మున్సిపాల్టీ సరఫరా చేయు నీటి లో క్లోరిన్ టెస్టింగ్ చేయించుట జరిగింది. మరియు మురికి కాలువలలో నీరు నిలువ గల ప్రాంతాలలో దోమల నివారణకు ఆయిల్ బాల్స్ వెయిట జరిగింది నిరుపేద మహిళలను గుర్తించి వారిని స్వయం సహాయక గ్రూప్ గా ఏర్పాటు చేయుటకు మహిళలకు అవగాహన కల్పించుట జరిగింది.మరియు చిరు వ్యాపారాలు చేసుకొనే వారికీ గుర్తించి స్ట్రీట్ వెండర్ సంఘలు చేయుటకు ప్రతి పాదనలు తీసుకోవడం జరిగింది,మరియు వ్యాపార సంస్థలను గుర్తించి ట్రేడ్ లైసెన్స్ వసూలు చేయడం తో పాటు రానున్న వర్షా కాలం ను దృష్టిలో పెట్టుకొని శిధిలావస్తలో కూలి పోవడానికి సిద్ధంగా వున్న భవనాల వారికీ నోటీసు లు జారీచేయుట జరిగింది అన్నారు , ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వొట్టే రేణుక ,మున్సిపల్ డీ.ఇ సత్యారావు, సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ ,టీఎంసీ శ్వేత,వార్డ్ అధికారి నరేష్ ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ శివప్రసాద్ ,వార్డు అధికారి బానోత్ నరేష్ జవాన్ రఫీ మహిళ సంఘము సభ్యులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

---

## సీనియర్ జర్నలిస్ట్ సత్యం భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించిన జర్నలిస్టులు



సూర్యాపేట / చివ్వేంల, జూన్ 14 (సూర్య సేన) : చివ్వేంల మండల సీనియర్ జర్నలిస్టు చెరుపల్లి సత్యం మృతి బాధాకరమని చిరకాల జర్నలిజంలో ఆయన అందించిన సేవలు సదా చిరస్మరణీయమని పలువురు సీనియర్ జర్నలిస్టులు కొనియాడారు. రోడ్డు ప్రమాదానికి మృతి చెందిన సీనియర్ జర్నలిస్టు చెరుపల్లి సత్యం భౌతిక కాయాన్ని శనివారం చివ్వేంల మండల కేంద్రంలో వారు సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. చివ్వేంల మండలంలో పోస్ట్ మాస్టర్ గా సేవలు అందించిన సత్యం జర్నలిస్టుగా, పోస్ట్మాస్టర్ గా ప్రజలకు సుపరిచితుడు అన్నారు. ముత్యాల లాంటి చేతి రాతతో అనేక ప్రజా సమస్యలపై తన కథనాలు రాసి పరిష్కారాలు చూపిన కలం యోధుడు సత్యం అని కొనియాడారు. ఆయన లేని లోటు నేటి జర్నలిజానికి తీరని లోటని ఆయన ఆశయాలను ఆదర్శాలను కొనసాగించాల్సిన బాధ్యత ప్రస్తుత జర్నలిస్టులపై ఉందన్నారు. నివాళులు అర్పించిన వారిలో సీనియర్ జర్నలిస్టులు యాల్క రాంరెడ్డి, దుబ్బాక మల్లారెడ్డి,బంటు కృష్ణ, జనార్దన చారి, పల్ల పరమేశ్, వెంకన్న, నాగార్జున, సతీష్, శిగ సురేష్, దేవరగట్ల సతీష్, తండు వెంకన్న తదితరులు ఉన్నారు.

---

## ఈనెల 9న ప్రచురించిన టెండరు ప్రకటన రద్దు


సూర్యాపేట కలెక్టరేట్, జూన్ 14 (సూర్య సేన) : సూర్యాపేట జిల్లాలోని వివిధ ప్రభుత్వ విభాగాలకు ఔట్సోర్సింగ్ సేవలను అందించడానికి సూర్యాపేట జిల్లాలో రిజిస్టర్డు ఔట్సోర్సింగ్ ఏజెన్సీల నుండి టెండర్ కోరుతూ టెండర్ ప్రకటన నెం. %ూ2/ూూ/ూ=ూు%/ 2025తో తేదీ.09.06.2025న దినపత్రికల యందు ప్రకటించిన టెండర్ ప్రకటనను అనివార్య కారణముల మూలంగా రద్దు చేసినట్లు తేజస్ నందలాల్ పవార్, జిల్లా కలెక్టర్ సూర్యాపేట శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మరియు తేది.14.6.2025న ప్రచురితమైన టెండర్ ప్రకటన సరైనదని తెలుపనైనది. కావున టెండరుదారులు అందరూ గమనించగలరని తెలియపరుచనైనది.

---

## ఆత్మీయ ట్రస్టును మరింతగా బలోపేతం చేయాలి..

**- ఆత్మీయ ట్రస్ట్ సేవలు అభినందనీయం**


**- ప్రజావైద్యులు రంగారెడ్డి**



సూర్యాపేట టౌన్, జూన్ 14 (సూర్య సేన) : విప్లవ విద్యార్థి ఉద్యమ సంఘం పిడిఎస్యులో పనిచేసిన పూర్వ విద్యార్థి కార్యకర్తలు నాయకులు ఇప్పుడు వ్యక్తిగత జీవితంలో కొనసాగుతూ ఉద్యమంలో పనిచేసి ఆరోగ్యానికి కూడా ఖర్చు పెట్టలేని స్థితిలో ఉన్న సహచరులకు ఒక ట్రస్టును ఏర్పాటు చేసి దాని ద్వారా ఆత్మీయతను పంచుతున్నటువంటి ఆత్మీయ ట్రస్ట్ చొరవ అభినందనీయమని ప్రజా వైద్యులు. తొలితరం పిడిఎస్యు నాయకులు కొప్పుల రంగారెడ్డి కొనియాడారు. పిడిఎస్యు సూర్యాపేట జిల్లా కార్యదర్శిగా పనిచేస్తూ చిన్నతనంలోనే గుండె జబ్బును ఎదుర్కొని ఆరోగ్యం సహకరించక వ్యక్తిగత జీవితం కొన సాగిస్తూ అదే జబ్బుతో ఇటీవల మరణించిన వీరబోయిన లింగయ్య కుటుంబానికి ఆత్మీయ ట్రస్టు నుండి 20, 000 ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ విప్లవ విద్యార్థి ఉద్యమ%శీ%లో సంబంధించిన పాల్గొని వ్యక్తిగత జీవితం కొన సాగిస్తూ ఆ చైతన్యాన్ని కొనసాగిస్తూ ఆ ఉద్యమంలో పనిచేసి ఆరోగ్య సమస్య లు ఎదుర్కొంటున్నవారికి అండగా ఉండడం అభినందనీయం అన్నారు. ఎంత డబ్బు అనే లెక్క కన్నా నా వాళ్ళు ఉన్నారు అనే మానసిక ధైర్యము ఇవ్వడం కొండంత అండ అని ఆత్మీయ ట్రస్టు ను ఇంకా బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మీయ ట్రస్టు ప్రతినిధులు చిన్ని, ధర్మార్జున్ సూర్యాపేట మాజీ పిడిఎస్యు నాయకులు, భద్రయ్య, డేవిడ్ కుమార్, బొడ్డు శంకర్, కునుకుంట్ల సైదులు, అరుణోదయ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




## శ్రీ. శే భూపతి మల్సురమ్మ చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించిన జర్నలిస్టులు



సూర్యాపేట / నూతనకల్, జూన్ 14 (సూర్య సేన) : సీనియర్ జర్నలిస్ట్ భూపతి రాములు మాతృమూర్తి భూపతి మల్సురమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దివంగత మల్సూరమ్మ జ్ఞాపకార్థం నెమ్మి కల్లోని ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన దశదిన కార్యక్రమానికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు అయితగాని రాంబాబు గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్, సూర్య సేన దినపత్రిక ఎడిటర్ పాల్వాయి జానయ్య, పలు పత్రికలకు చెందిన జర్నలిస్టులు, న్యాయవాదులు, పారాలీగల్ వాలంటీర్లు, సామాజికవేత్తలు హాజరై వారి చిత్ర పటానికి పూలమాలలతో శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.

## పాటి మీది ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా కుంకుమార్చన




చౌటుప్పల్ ప్రతినిధి, జూన్ 14 (సూర్య సేన) : చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని పాటి మీది ఆంజనేయ స్వామి దేవాలయంలో 6వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం శివలింగానికి అభిషేక



కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు ఘనంగా కుంకుమార్చన కార్యక్రమం చేశారు. అనంతరం భక్తులకు దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ చౌటుప్పల్ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, దేవస్థాన కమిటీ అధ్యక్షులు సంద గళ్ళ నాగరాజు గౌడ్,ప్రధాన కార్యదర్శి ఉడుగు రమేష్ గౌడ్, సంద గళ్ళ సతీష్ గౌడ్, మంచి కంటి భాస్కర్ గుప్తా, సోమవారం సత్తయ్య, కామిశెట్టి వెంకటేశం, దేపరాజు, చెవగొని మహేష్, గోషిక నరసింహ, దాచపల్లి శ్రీనివాస్, బొడిగ బాలకృష్ణ, గుజ్జుల రవీందర్ రెడ్డి, మునుకుంట్ల సత్యనారాయణ, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి,కామిశెట్టి చంద్రశేఖర్, కుక్కల నరసింహ, బొబ్బిళ్ళ రాజేందర్ అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు.

## నేడు బ్రాహ్మణ కళ్యాణమండపంలో యోగ పై అవగాహన సమావేశం




సూర్యాపేట టౌన్, జూన్ 14 (సూర్య సేన) : ఈనెల 21న అంతర్జాతీయ యోగా డే సందర్భంగా యోగ డే సందర్భంగా నేడు పట్టణం లోని బ్రాహ్మణ కళ్యాణ మండపంలో యోగ సంబరాలు, అవగాహన సదస్సునిర్వహిస్తున్నట్లు సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రం యోగా గురువు చాడపాపిరెడ్డి తెలిపారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రంలో సాధకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ఐక్యరాజ్యసమితిని ఒప్పించి అంతర్జాతీయ యోగ డే ప్రకటించి నేటికీ 10 సంవత్సరములు పూర్తయి 11వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు వన్ ఎర్త్ .. వన్ హెల్త్ స్లోగన్ తో యోగ డే సంబరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నేడు ఆదివారం బ్రాహ్మణ కళ్యాణ మండపంలో ఉదయం ఐదు గంటల నుండి 8 గంటల వరకు జరిగే యోగా వేడుకల్లో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

# డ్రైవర్లు మంచి నైపుణ్యం కలిగి క్రమశిక్షణతో వాహనాలు నడపాలి



- స్కూల్ పిల్లలను రవాణా చేసే వాహనాలు మంచి స్థితిలో ఉండాలి.
- డ్రైవర్స్ క్రమశిక్షణతో స్కూల్ వాహనాలు నడపాలి
- విద్యాసంస్థల యాజమాన్యాలు జాగ్రత్తలు పాటించాలి
- పోలీసు తనిఖీలు నిర్వహిస్తాం.
- రోడ్డు భద్రత, వాహన నియమనిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవు.
- జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్

సూర్యాపేట క్రైమ్, జూన్ 14 (సూర్య సేన) : విద్యాసంస్థలు, పాఠశాలలు ప్రారంభమైనాయని, ఈ సందర్భంగా పాఠశాలలకు విద్యార్థులను రవాణా చేసే వాహనాలు మంచి కండిషన్ లో ఉండాలని, వాహనాల నిర్వహణలో నియమనిబంధనలు పాటించాలని, స్థితిగతులను ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలి, లోపాలు సవరించుకోవాలి అని జిల్లా ఎస్పీ నరసింహ విద్యాసంస్థల యాజమాన్యాలను, వాహనాల యజమానులను ఆదేశించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యాసంస్థలకు విద్యార్థులను రవాణా చేస్తున్నటువంటి బస్సులు, వ్యానులు, ఆటోలు, ఇతర రవాణ తరహా వాహనాలు ఏవైనా మంచి కండిషన్ లో ఉండాలని, వాటి నడిపే డ్రైవర్లు మంచి నైపుణ్యం కలిగి క్రమశిక్షణతో వాహనాలు నడపాలి అన్నారు. వాహన సామర్థ్యానికి మించి పిల్లలను రవాణా చేయవద్దు అన్నారు. వాహనాల్లో మ్యూజిక్ పరికరాలు ఉపయోగించవద్దు అని అన్నారు. అతివేగంగా వాహనాలు నడపవద్దు, మద్యం మత్తులో వాహనాలు నడపవద్దు, రోడ్డు క్రాసింగ్ ల వద్ద అత్యంత జాగ్రత్తగా ఉండాలి అన్నారు. విద్యార్థులను తీసుకొచ్చే క్రమంలో అసభ్యంగా ప్రవర్తిస్తే చట్టపరంగా కఠినంగా చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు. పోలీసు తనిఖీలు నిర్వహిస్తాం నిభందనలు పాటించకపోతే చర్యలు తప్పవు అన్నారు. పిల్లల తల్లిదండ్రులు కూడా జాగ్రత్తలు పాటించాలని అన్నారు.

# డిగ్రీ చివరి విడత అడ్మిషన్లు ప్రారంభం

- రిజిస్ట్రేషన్ లో బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వండి
- డిగ్రీ కొత్త కోర్సులను సద్వినియోగం చేసుకోండి
- అందుబాటులో బీఏ, బీకాం బిఎఫ్ఎస్ఐ, బీకాం టాక్సేషన్, బీకాం కంప్యూటర్స్, బీఎస్సీ ఎంపిసి, బి జెడ్ సి కోర్సులు
- ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్

హైదరాబాద్ /మంచిర్యాల / బెల్లంపల్లి, జూన్ 14 (సూర్య సేన): బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఉన్న ఏకైక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దోస్త్ నోటిఫికేషన్ ప్రకారం మూడవ మరియు చివరి విడత డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. ఇప్పటికే రెండు విడతల్లో డిగ్రీ సీట్ల కేటాయింపు జరగగా ప్రస్తుతం డిగ్రీ ప్రవేశానికి చివరి అవకాశం అందుబాటులో ఉందని వివరించారు. అన్ని హంగులతో కొనసాగుతున్న బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రస్తుత 2025–26 విద్యా సంవత్సరంలో నూతన కోర్సులు ప్రారంభమయ్యాయని, వాటిని సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని కోరారు. దోస్త్ వెబ్సైట్ ద్వారా బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లను అందజేస్తున్నామని తెలిపారు. ఈనెల 19 వరకు అవకాశం కాగ్, మూడవ మరియు చివరి విడత అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైందని... ఈనెల 19వ తేదీ వరకు కొనసాగుతుందని.. ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. కళాశాలలో బిఏ, బీకాం, బీఎస్సీ ఎంపీసీ, బి జెడ్ సి కోర్సులతో పాటు ఈ ఏడాది కొత్తగా బీకాం "బ్యాంకింగ్ ఫైనాన్స్ సర్వీసెస్ ఇన్సూరెన్స్", బీకాం టాక్సేషన్ అందుబాటులో ఉ




న్నాయని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, వైస్ ప్రిన్సిపాల్, దోస్త్ కోఆర్డినేటర్ మేడ తిరుపతి తెలిపారు. డిగ్రీ అడ్మిషన్ దోస్తు సందేహాలకు 9959269975 ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ని సంప్రదించాలని తెలిపారు.

# బనకచర్లపై కళ్లు తెరవండి



హైదరాబాద్, జూన్ 14 (సూర్య సేన) : కృష్ణా జలాలను అక్రమంగా తరలించడానికి పోతిరెడ్డిపాడు ఎలా మారిందో గోదావరి జలాలను తరలించుకుపోవడానికి బనకచర్ల అలాంటిదేనని మాజీ మం త్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఏ హరీష్‌రావు ఆరోపించారు. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో ఎపి సర్కారు ముందుకెళ్తుంటే తెలంగాణ సిఎం, ఇరిగేషన్ శాఖ మం త్రి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. గో దావరి –బనకచర్ల లింక్ ప్రాజెక్టులపై తెలంగాణ భవన్‌లో శనివారం హరీశ్ రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇ చ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్ర భుత్వంపై ఆయన పలు విమర్శలు గు ప్పించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బ నకచర్ల ప్రాజెక్టు నిర్మాణ పనులను చు రుగ్గా చేపడుతుంటే, మన ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని హరీష్ రావు విమర్శించారు. రాష్ట్రంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వ మా లేక చంద్రబాబు డైరెక్షన్‌లో నడుస్తున్న ప్రభుత్వమా? అని హరీష్ రావు ప్రశ్నించారు. ఈ నెలాఖరు నాటికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టెండర్లు పిలిచేందుకు సన్నాహాలు చేస్తుంటే, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇంకా నిద్రలోనే ఉందని ఆరోపించారు. నీటిపారుదల శాఖ ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఉత్తుత్తి మాటలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం పెట్టడానికి ఎందుకు ముందుకు రావడం లేదని ప్రశ్నించారు.

నిధులు ఆంధ్రాకే, నదులు ఆంధ్రాకే

కాంగ్రెస్ ప్రభుత్వానికి కెటిఆర్, ప్రతిపక్ష నేతలపై ఎలా కేసులు పెట్టాలనే దానిపైనే ధ్యాస తప్ప రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలనే ఆలోచన లేదని హరీష్ రావు విమర్శించారు. ప్రతిపక్షాల మీద ఇరిటేషన్ తప్ప, ఇరిగేషన్ మీద దృష్టి లేదని మండిపడ్డారు. రాష్ట్ర ప్రయోజనాలు పదవుల కోసం తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. గోదావరి బనకచర్లకు టెండర్లు పిలుస్తుంటే సిఎం రేవంత్‌రెడ్డి ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. కృష్ణా నీళ్ళు తాత్కాలిక ఒప్పందానికి మించి ఎపి తీసుకుపోతుంటే ఎందుకు మాట్లాడరు..గోదావరి నదిలో తెలంగాణకు ద్రోహం తలపెడితే ఎందుకు స్పందించరు..? అని అడిగారు. గత రెండు కేంద్ర బడ్జెట్లు చూస్తే ఆంధ్రప్రదేశ్‌కు నిధుల వరద తెలంగాణకు గుండు సున్నా అని వివరించారు. నిధులు ఆంధ్రాకే, నదులు ఆంధ్రాకే తెలంగాణకు సున్నా.. ఇదీ ఢిల్లీ పాలకుల వైఖరి అని ధ్వజమెత్తారు. నిధుల్లో, నదుల్లో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగినప్పటికీ ఈ రాష్ట్రంలో ఉన్న 8 మంది కాంగ్రెస్ ఎంపీలు, 8 మంది బిజెపి ఎంపీలు నోరు విప్పడం లేదని మండిపడ్డారు.

తెలంగాణకు చెందిన ఇద్దరు కేంద్ర మంత్రుల నుంచి ఎలాంటి స్పందన లేదని పేర్కొన్నారు. గోదావరి –బనకచర్లకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిధులు ఇచ్చి సహకరిస్తోందని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసే హక్కు కేంద్రానికి ఎవరు ఇచ్చారని అడిగారు. 2 టిఎంసిల బాబ్లీ నీటి కోసం చంద్రబాబు నాయుడు 2008లో పెద్ద పోరాటం చేశారని, 200 టిఎంసిలతో అక్రమ ప్రాజెక్టు కడుతుంటే తెలంగాణ ప్రభుత్వం ఎంత పోరాటం చేయాలని అన్నారు. మీ దోస్తానా కోసం తెలంగాణ ప్రయోజనాలు తాకట్టు పెడతారా..? అంటూ సిఎం రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. తెలంగాణ కంటే పది రెట్ల నిధులు ఆంధ్రకి ఇచ్చినమని స్వయంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆంధ్రాలో చెప్పారని గుర్తు చేశారు. కేంద్రంలో పరపతితో చంద్రబాబు పై నుండి కాకుండా పోలవరం నుండి నీళ్ళు మళ్ళించి, కేంద్రం నుండి నదుల అనుసంధానం పేరుతో నిధులు తెచ్చుకున్నారని తెలిపారు. అయినా రేవంత్ రెడ్డికి, మంత్రులకు కదలిక లేదని విమర్శించారు. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో రాష్ట్ర ప్రభుత్వంపై ఇప్పటికైనా కళ్లు తెరవాలని విజ్ఞప్తి చేశారు. ఇంకా ఎక్కువ నష్టం జరగక ముందే గోదావరి %–% బనకచర్లను అడ్డుకోవాలని కోరారు. బిఆర్ఎస్‌కు రాజకీయాల కంటే రాష్ట్ర భవిష్యత్తే ముఖ్యం అని, బనకచర్ల ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసే ఏ పోరాటానికైనా తాము మద్దతిస్తామని వెల్లడించారు. ఈ విషయంలో అసెంబ్లీలో తీర్మానం చేద్దామంటే సహకరిస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు రాకపోతే బిఆర్ఎస్ పార్టీ ప్రజా పోరాటానికి, న్యాయపోరాటానికి శ్రీకారం చుడుతుందని వెల్లడించారు.రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెట్టవద్దని కోరారు.

## అనాజిపురం మోడల్ స్కూల్లో ఈనెల 16న స్పాట్ అడ్మిషన్లు

సూర్యాపేట / పెన్పహాడ్, జూన్ 14 (సూర్య సేన) : మోడల్ స్కూల్ అనాజీపురంలో 6వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు స్పాట్ అడ్మిషన్లు ఈ నెల 16వ తేదీన జరుగుతున్నవి. 6వ తరగతిలో 40 సీట్లు, 7వ తరగతిలో 10 సీట్లు, 8వ తరగతిలో 6 సీట్లు, ఇంటర్మీడియట్ ఫస్ట్ సంవత్సరం లో 30 సీట్లు ఖాళీగా ఉన్నాయని ప్రిన్సిపాల్ కోడి లింగయ్య ఒక ప్రకటనలో తేలిపారు.అడ్మిషన్ల కోసం ప్రవేశ పరీక్ష రాయని పెన్పహాడ్ మండలం, సూర్యాపేట పరిసర ప్రాంతం విద్యార్థులు కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వివరాలకు 9989636205 కు సంప్రదించగలరని తెలియజేసారు.

## నారాయణ ప్రైవేటు విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలి



- ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల అధ్యక్ష కార్యదర్శులు దాసరి ప్రకాష్, తీగుళ్ల శ్రీనివాస్

చౌటుప్పల్ ప్రతినిధి, జూన్ 14 (సూర్య సేన) : ఎలాంటి అనుమతులు లేకుండా నారాయణ ప్రైవేట్ విద్యాసంస్థల్లో విద్యా వ్యాపారాన్ని చేస్తు పాఠ్యపుస్తకాలను అమ్ముతున్నారని వెంటనే అట్టి విద్యా సంస్థపై విద్యాధికారులు చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల అధ్యక్ష కార్యదర్శులు దాసరి ప్రకాష్, తీగుళ్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు.శనివారం చౌటుప్పల్ పట్టణ కేంద్రం లేని నారాయణ విద్యాసంస్థ లో ఎలాంటి అనుమతులు లేకుండా స్కూల్లో బుక్స్, యూనిఫామ్స్ అమ్ముతుండడంతో స్కూల్ ముందు ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎలాంటి అనుమతులు లేకుండా నారాయణ విద్యాసంస్థ అడ్మిషన్ల పేరుతో తల్లిదండ్రులను మోసం చేసి వేలాది రూపాలు వసూలు చేస్తున్నారని విమర్శించారు. నారాయణ విద్యాసంస్థకు విద్య సరుకుగా మారిందని, అనుమతులు లేకుండా పాఠ్యపుస్తకాలు అమ్ముతూ దండిగా సొమ్ము రాబట్టుకుంటున్నారని అన్నారు. ఇలాంటి విద్యాసంస్థలపై చర్యలు తీసుకోకుండా విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరంట కుండా వ్యవహరిస్తున్నారని అన్నారు. తక్షణమే అధికారులు అనుమతి లేకుండా నడుపుతున్న ప్రైవేటు పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని, అనుమతులు లేకుండా అమ్ముతున్న పాఠ్యపుస్తకాలను సీజ్ చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఏదన్నా కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వరుణ్ తేజ, నూనె రాము ,బక్క నందు ,రాకేష్,బన్నీ,జయంత్ ,సిద్దు ,ప్రశాంత్,శివ ,కిషోర్, తదితరులు ఉన్నారు.


# ఐటీ రిటర్న్స్ దాఖలు చేయలేదా?




**ముంబై, జూన్, 14 (సూర్యసేన ప్రతినిధి):** దేశాభివృద్ధికి ఆదాయపు పన్ను చెల్లింపులు చాలా కీలకం. ఇది ప్రభుత్వానికి ప్రాథమిక ఆదాయ వనరుగా ఉంటుంది. ఈ నిధులను జీతాలు, సంక్షేమ కార్యక్రమాలు, ప్రభుత్వ ప్రాజెక్టులు, రక్షణ, ఇతర ప్రయోజనాల కోసం చెల్లించడానికి ఉపయోగిస్తారు. ప్రతి పన్ను విధించదగిన సంస్థ ప్రభుత్వానికి తన బకాయిలను చెల్లిస్తుందని నిర్ధారించుకోవడానికి పన్ను చెల్లింపుదారులు పన్ను మొత్తంతో పాటు ఆదాయపు పన్ను రిటర్న్‌లను (ఐటీఆర్) దాఖలు చేయాలి. అయితే ఐటీఆర్ అంటే ఏమిటి? ఇచ్చిన వ్యవధిలోపు ఒక వ్యక్తి దానిని దాఖలు చేయకపోతే ఏమి అవుతుందో? ఆదాయపు పన్ను రిటర్న్ లేదా ఐటీఆర్ అనేది ఒక నిర్దిష్ట ఆర్థిక సంవత్సరానికి మీ స్థూల పన్ను విధించదగిన ఆదాయాన్ని చూపించే ఫారమ్. పన్ను చెల్లింపుదారులు తమ ఆదాయం, తగ్గింపులు, మినహాయింపులు చెల్లించిన పన్నులను అధికారికంగా వెల్లడించడానికి ఈ ఫారమ్‌ను ఉపయోగిస్తారు. ఫలితంగా ఇది ఇచ్చిన ఆర్థిక సంవత్సరానికి మీ నికర ఆదాయ పన్ను బాధ్యతను నిర్ణయిస్తుంది. పన్ను ఆడిట్‌కు బాధ్యత వహించని వ్యక్తుల కోసం ఆదాయపు పన్ను రిటర్న్‌లను దాఖలు చేయడానికి గడువు తేదీ తదుపరి ఆర్థిక సంవత్సరం జూలై 31గా ఉంటుంది.

అయితే ఈ గడువు తేదీలోపు మీ ఐటీఆర్‌ను దాఖలు చేయకపోతే, సెక్షన్ 234 ఎఫ్ కింద మీకు రూ. 5,000 ఆలస్య రుసుము విధించే అవకాశం ఉంటుంది. అయితే మీ వార్షిక ఆదాయం రూ. 5 లక్షల కంటే తక్కువ ఉంటే ఆలస్య ఖర్చులు రూ. 1000 కి పరిమితం చేశారు. సెక్షన్ 234ఏ ప్రకారం, మీరు పన్నులు చెల్లించకపోతే మీరు బకాయి ఉన్న పన్ను మొత్తంపై ప్రతి నెలా 1 శాతం వడ్డీని చెల్లించాల్సి ఉంటుంది. ఈ వడ్డీని మీరు సంబంధిత ఆర్థిక సంవత్సరానికి రిటర్న్ దాఖలు చేసిన రోజు నుండి గడువు తేదీ వరకు లెక్కిస్తారు. రూ. 25,000 దాటిన ఆదాయపు పన్ను బకాయిదారులకు కనీసం 6 నెలలు నుండి 7 సంవత్సరాల వరకు కఠిన జైలు శిక్ష, అలాగే జరిమానా విధించవచ్చు. రూ. 25,000 కంటే తక్కువ ఉంటే కనీసం మూడు నెలలు, గరిష్టంగా రెండు సంవత్సరాల వరకు కఠిన జైలు శిక్ష, అలాగే జరిమానా విధించవచ్చు. మీరు గడువు తేదీకి ముందు లేదా గడువు తేదీలోపు మీ ఆదాయపు పన్ను రిటర్న్‌ను దాఖలు చేస్తే మీరు నష్టాలను తదుపరి సంవత్సరాలకు బదిలీ చేయడానికి అనుమతి ఇస్తారు.

## 1.80 లక్షల మోసపూరిత లింక్‌లను బ్లాక్ చేసిన ఎయిర్‌టెల్




**ముంబై, జూన్, 14 (సూర్యసేన ప్రతినిధి):** భారతదేశంలోని అత్యంత డిజిటల్‌గా అభివృద్ధి చెందిన రాష్ట్రాలలో ఒకటిగా తెలంగాణ స్థానం పొందడంతో, దాని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ఆన్‌లైన్ మోసాల ముప్పు పెరిగింది. మోసగాళ్ళు ఫిషింగ్ లింక్‌లు, నకిలీ డెలివరీలు, నకిలీ బ్యాంకింగ్ హెచ్చరికల ద్వారా వినియోగదారులను లక్ష్యంగా చేసుకుంటున్నారు. భారతీ ఎయిర్‌టెల్ తెలంగాణలో పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాల నుండి కస్టమర్‌లను రక్షించే లక్ష్యంలో గణనీయమైన పురోగతిని ప్రకటించింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ ద్వారా మోసాలను ఎప్పటికప్పుడు గుర్తిస్తోంది. ఈ వ్యవస్థను దేశవ్యాప్తంగా అమలు చేయడంలో భాగంగా ఎయిర్‌టెల్ 180,000 కంటే ఎక్కువ హానికరమైన లింక్‌లను బ్లాక్ చేసింది. అలాగే తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 5.4 మిలియన్లకు పైగా వినియోగదారులను రక్షించింది. దాని అధునాతన మోస-గుర్తింపు వ్యవస్థను ప్రారంభించిన కేవలం 25 రోజుల్లోనే ఈ ఘనతను సాధించినట్లు ఎయిర్‌టెల్ తెలిపింది. అయితే పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాల నుంచి తెలంగాణలోని వినియోగదారులను రక్షించే వ్యవస్థలో తాము గణనీయమైన పురోగతి సాధించామని ఎయిర్ టెల్ ప్రకటించింది. అన్ని ఎయిర్‌టెల్ మొబైల్, బ్రాడ్‌బ్యాండ్ కస్టమర్లకు స్వయంచాలకంగా ప్రారంభించిన ఈ అధునాతన వ్యవస్థ వాట్సాప్, ఔట్లుక్‌రాజూజూజూ, టెలిగ్రామ్, ఫేస్‌బుక్, ×అర్ఘుస్త్రఖ్పఎ, జు-ఖ్మఅశ్రీ, ఇతర బ్రౌజర్‌లలో లింక్‌లను స్కాన్ చేసి ఫిల్టర్ చేస్తుంది. ఇది ప్రతిరోజూ 1 బిలియన్ ఖ=ా లను పరిశీలించడానికి రియల్-టైమ్‌లో మేధస్సును ఉపయోగించుకుంటుంది. అలాగే 100 మిల్లీసెకన్లలోపు హానికరమైన సైట్‌లకు యాక్సెస్‌ను బ్లాక్ చేస్తుంది. మోసగాళ్లు ఇతర లింకులను పంపిస్తూ వినియోగదారులను మోసగిస్తున్నారు. అలాంటి లింక్‌లను ఎయిర్‌టెల్ గుర్తించి వెంటనే బ్లాక్ అయ్యేలా చర్యలు చేపడుతోంది. ఎయిర్‌టెల్ ఈ సైట్‌ను ప్రమాదకరంగా గుర్తించి బ్లాక్ చేస్తుంది. దీని వల్ల వినియోగదారులు మోసపోకుండా రక్షించేందుకు దోహదపడుతుందని ఎయిర్‌టెల్ తెలిపింది. ఈ రియల్-టైమ్ ఇంటర్‌సెప్షన్ వినియోగదారులు అన్ని రకాల మోసాలకు బలైపోకుండా నిరోధిస్తుంది. ఈ సందర్భంగా ఎయిర్‌టెల్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సిఇఒ అజయ్ అనంతపద్మనాభన్ మాట్లాడుతూ.. మా కస్టమర్లను అన్ని రకాల మోసాల నుండి రక్షించడం మా అత్యున్నత ప్రాధాన్యత.. ఈ పరిష్కారాన్ని ఉచితంగా అందించడానికి అంకితభావంతో ఉన్నాము.. ఈ ప్రాంతంలో మా సామర్థ్యాలను మెరుగుపరచడానికి, మా కస్టమర్ల అత్యవసర అవసరాలను తీర్చడానికి కృషి చేస్తున్నామని అన్నారు. ా×-ఆధారిత మోస గుర్తింపు వ్యవస్థ చాలా అవసరం. మా పరిష్కారం తెలంగాణలోని కస్టమర్లకు సైబర్ మోసానికి వ్యతిరేకంగా బలమైన రక్షణను అందిస్తుందని, వారు డిజిటల్ ల్యాండ్‌స్కేప్‌ను హామీతో నావిగేట్ చేయడానికి వీలు కల్పిస్తుందని తాము విశ్వసిస్తున్నామని పేర్కొన్నారు. అలాగే తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్, డిజి అండ్ డైరెక్టర్, ఐపిఎస్, శిఖా గోయెల్ మాట్లాడుతూ.. తెలంగాణలో సైబర్ సెక్యూరిటీ చొరవ మోసాలను పరిష్కరించడానికి దాని ప్రయత్నాలను విస్తృతం చేస్తోందన్నారు. వినియోగదారులకు ఎలాంటి సైబర్ మోసాలు జరుగకుండా భద్రతా చర్యలను బలోపేతం చేస్తున్నట్లు చెప్పారు.

## ఆకాశాన్నంటుతున్న బంగారం ధరలు..



**ముంబై, జూన్, 14 (సూర్యసేన ప్రతినిధి):** బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి. వెండి కూడా తగ్గేదేలే అన్నట్లుగా తన పెరుగుదలను కొనసాగిస్తూనే ఉంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో కిలో వెండి ధర ఒక లక్షా 8 వేల, 800 పలుకుతోంది. ఈ ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవి.. బంగారం ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. గత కొన్ని రోజుల క్రితం లక్ష రూపాయలను ఢీకొట్టిన బంగారం ధర ఆ తర్వాత మెల్లిగా తగ్గుతూ వచ్చింది. ఇప్పుడు మరోసారి లక్ష దాటేందుకు సిద్ధమవుతోంది. ప్రపంచ మార్కెట్లలో నెలకొన్న అనిశ్చితితో పాటు అమెరికా చైనా మధ్య వాణిజ్య చర్చలు జరుగుతున్న నేపథ్యంలో బంగారం ధరలు ఇంకా పెరిగే అవకాశాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఇక బంగారానికి మన భారతీయ సాంప్రదాయంలో ప్రత్యేక స్థానముంది. జూన్ 13న దేశీయంగా తులం బంగారం ధర 99,290 రూపాయల వద్ద ట్రేడవుతోంది. మరో పక్క వెండి కూడా తగ్గేదేలే అన్నట్లుగా తన పెరుగుదలను కొనసాగిస్తూనే ఉంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో కిలో వెండి ధర ఒక లక్షా 8 వేల, 800 పలుకుతోంది. ఈ ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవి మాత్రమే. రోజులో పెరగవచ్చు.. తగ్గవచ్చు..లేదా స్థిరంగా కొనసాగవచ్చు. ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,440 రూపాయలు ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర 91,160 రూపాయల వద్ద కొనసాగుతుంది. ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,290 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 91,010 వద్ద కొనసాగుతోంది. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,290 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 91,010 వద్ద కొనసాగుతోంది. విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,290 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 91,010 వద్ద ఉంది. ఇక చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,290 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 91,010 వద్ద కొనసాగుతోంది. బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,290 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 91,010 వద్ద కొనసాగుతోంది.

## టీఎంసీకి ఐసీఐసీఐ బ్యాంక్ రూ.550 కోట్ల విరాళం




**ముంబై, జూన్, 14 (సూర్యసేన ప్రతినిధి):** విశాఖపట్నంలో అడ్వాన్స్‌డ్ క్యాన్సర్ కేర్ బ్లాక్ ఏర్పాటుకు ఐసిఐసిఐ బ్యాంక్, టాటా మెమోరియల్ సెంటర్ (టీఎంసీ) శంకుస్థాపన చేశాయి. ఇరు సంస్థలు సంయుక్తంగా హోమీ బాబా క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్ (హెచ్‌బీసీహెచ్‌ఆర్‌సీ)లో కొత్త భవనాన్ని ఏర్పాటు చేయ నున్నాయి. దీని కోసం ఐసీఐసీఐ బ్యాంక్ రూ.550 కోట్ల భారీ విరాళాన్ని ప్రకటించింది. ఐసీఐసీఐ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సందీప్ బాత్రా, టాటా మెమోరియల్ సెంటర్ (ముంబయి) డైరెక్టర్ సుదీప్ గుప్తా సమక్షంలో ఐసిఐసిఐ బ్యాంక్ ఛైర్మన్ ప్రదీప్ కుమార్ సిన్హా కొత్త భవనం శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. దాదాపు 3.9 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ బ్లాక్‌ను ఏర్పాటు చేస్తున్నాయి. 2027 నాటికి పూర్తి కానున్న ఈ ఎనిమిది అంతస్తుల భవనం ఏడాదికి 3,000 మంది రోగులకు సేవలను అందించనుంది. ప్రస్తుత హెచ్‌బీసీహెచ్‌ఆర్‌సి ఏడాదికి 6,200 రోగులకు సేవలందిస్తోంది. కొత్త బ్లాక్‌లో 555 పడకలు ఉంటాయని సందీప్ బాత్రా తెలిపారు. విశాఖ, నవీ ముంబయి, న్యూ చండీగఢ్‌లో కొత్తగా మూడు టీఎంసీ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు తొలుత రూ.1200 కోట్ల విరాళం ఇవ్వాలని యోచించామని.. ప్రస్తుతం పెరిగిన అవసరాల రీత్య రూ.1,800 కోట్లకు పెంచుతున్నందుకు సంతోషిస్తున్నామన్నారు.

## అల్పైన్ లిబే తొలి లిక్విడ్ చాకో ఫిల్డ్ పాప్




**ముంబై, జూన్, 14 (సూర్యసేన ప్రతినిధి):** అల్పైన్ లిబే ఎక్లైర్స్ ను కుటుంబాలు ఎంతో కాలంగా ఇష్టపడుతున్నాయి. దాని సిగ్నేచర్ సమృద్ధి, లిక్విడ్ చాకొ వంటి సెంటర్ - వినియోగదారులు ప్రేమించి ఆశించే ఆనందం హాల్ మార్క్ భోగలాలసత్వం. ఈ దిగ్గజపు అనుభవం ఆధారంగా, అల్పైన్ లిబే ఇప్పుడు చాకొ వంటి లిక్విడ్ ఫిల్లింగ్ తో భారతదేశపు మొదటి లాలీపాప్ - అల్పైన్ లిబే ఎక్లైర్స్ పాప్ విడుదల చేసి సరికొత్త రూపంలో అదే చాకొ వంటి ఆనందాన్ని తెచ్చింది. రూ. 5కి, ఎక్లైర్స్ పాప్ ప్రీమియం ఇంద్రియాల అనుభవం అందిస్తుంది - సమృద్ధియైన, సెంటర్ లో ప్రవహించే చాకొ వంటి దానితో ప్రసిద్ధి చెందిన నమిలే కారామెల్ ఎక్స్ టీరియర్ ను కలిపింది. ఇది ఏ సమయంలోనైనా తమ కోరికలను సంతృప్తిపరచుకోవాలని కోరుకునే యువత, యుక్త వయస్కుల వారి కోసం సౌకర్యవంతంగా, ప్రయాణిస్తూనే నమలదగిన రూపంలో, రూపొందించబడింది. మీరు దానిని నెమ్మదిగా ఆస్వాదిస్తున్నా లేదా ఆ ఒక్క, ఆనందకరమైన బైట్ ను ఎంచుకున్నా, ఎక్లైర్స్ పాప్ రోజూవారీ చిరుతిండిని స్వచ్ఛమైన చాకొ వంటిది ఆనందంగా మారుస్తుంది. "అల్పైన్ లిబే ఎక్లైర్స్ పాప్ తో, అత్యంతగా ఇష్టపడిన అనుభవాన్ని కొత్త, సౌకర్యవంతమైన రూపంలోకి విస్తరించడమే మా లక్ష్యం. ఎక్లైర్స్ చాకొ వంటిది సెంటర్ ను ఎంత లోతుగా ప్రేమించారో మాకు తెలుసు. ఈ ఉత్పత్తి అన్ని విధాల ఆ లాలసత్వాన్ని ముందుకు తీసుకువెళ్తుంది.

# పెట్టుబడిదారులకు శుభవార్త.....




**ముంబై, జూన్, 14 (సూర్యసేన ప్రతినిధి):** భారతదేశంలోని పెట్టుబడిదారులు తక్కువ సమయంలో అధిక రాబడి వచ్చే పథకాలపై ఆసక్తి చూపుతున్నారు. ముఖ్యంగా పెట్టుబడి రిస్క్ అయినా పర్లేదు కానీ మంచి రాబడి కోరుకునే వారి సంఖ్య పెరిగింది. ఇలాంటి వారికి లిక్విడ్ మ్యూచువల్ ఫండ్స్ మెరుగైన ఎంపిక అని నిపుణులు చెబుతున్నారు. లిక్విడ్ మ్యూచువల్ ఫండ్ అనేది స్వల్పకాలిక రుణ సాధనాల్లో పెట్టుబడి పెట్టే రుణ నిధి. సాధారణంగా లిక్విడ్ మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి ట్రెజరీ బిల్లులు (టి-బిల్లులు), వాణిజ్య పత్రాలు, డిపాజిట్ సర్టిఫికెట్లు, కొలేటరలైజ్డ్ లెండింగ్, బారోయింగ్ ఆబ్లిగేషన్స్ (సీబీఎల్ఓ) వంటి సాధనాల్లో చేస్తారు. వీటి పరిపక్వత కాలం సాధారణంగా 91 రోజుల వరకు ఉంటుంది. లిక్విడ్ మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడులు స్వల్ప కాలానికి ఉద్దేశించినవి కాబట్టి అవి వడ్డీ రేటు హెచ్చుతగ్గుల నుంచి తక్కువ రిస్క్‌ను ఎదుర్కొంటాయి. కనీస పెట్టుబడి మొత్తం పథకాలను బట్టి మారుతూ ఉంటుంది. పెట్టుబడిదారులు తమ బడ్జెట్ ప్రకారం పెట్టుబడి పెట్టడానికి సరళతను అందిస్తుంది. లిక్విడ్ మ్యూచువల్ ఫండ్ పనితీరు లిక్విడ్ మ్యూచువల్ ఫండ్ పెట్టుబడిదారునికి భద్రత, ద్రవ్యతను అందిస్తుంది. దీని ప్రకారం ఫండ్ మేనేజర్ మంచి క్రెడిట్ రేటింగ్, డిఫాల్ట్ అవకాశాలు తక్కువగా ఉన్న సాధనాల్లో పెట్టుబడి పెడతాడు. రాబడిని సృష్టించడం కంటే మూలధన రక్షణ చాలా ముఖ్యం. ఇది స్వల్పకాలిక పెట్టుబడి ఎంపిక కాబట్టి, వడ్డీ రేటు హెచ్చుతగ్గులకు ఇది తక్కువ హాని కలిగిస్తుంది. తక్కువ రిస్క్‌తో స్వల్పకాలిక పెట్టుబడి పెట్టాలనుకునే పెట్టుబడిదారులు లిక్విడ్ మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టవచ్చు. వెంటనే నగదు అవసరం లేని మిగులు నగదు ఉన్న వ్యక్తి లిక్విడ్ మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టడం ద్వారా మంచి రాబడిని పొందవచ్చు. లిక్విడ్ ఫండ్లు సాధారణంగా సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్ కంటే మెరుగైన రాబడిని అందిస్తాయి. పెట్టుబడిదారులు తరచుగా అత్యవసర నిధిని నిర్మించడానికి తమ డబ్బును లిక్విడ్ ఫండ్లలో పెడతారు. అవసరమైన సమయంలో డబ్బును సులభంగా పొందవచ్చు. పెట్టుబడి పెట్టడం ఇలా లిక్విడ్ ఫండ్‌లో పెట్టుబడి పెట్టడానికి, మీరు పెట్టుబడి పెట్టాలనుకుంటున్న పథకాన్ని అందించే ఫండ్ హౌస్ వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు. మీరు వెబ్‌సైట్‌లోకి ప్రవేశించిన తర్వాత పెట్టుబడి పెట్టడానికి అవసరమైన దశలను అనుసరించాల్సి ఉంటుంది. లిక్విడ్ మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టడానికి మీరు థర్డ్ పార్టీ పెట్టుబడి యాప్‌లను కూడా ఉపయోగించవచ్చు.



# వెంకీ ఫ్యాన్స్‌కు ఈసారి ఇలా షాకిచ్చారు

వెబ్ సిరీస్ ట్రెండ్‌ను బాలీవుడ్ చాలా ముందుగా అడాప్ట్ చేసుకుంది. అక్కడ సైఫ్ అలీ ఖాన్, షాహిద్ కపూర్, అభిషేక్ బచ్చన్.. ఇలా పెద్ద పెద్ద తారలు వెబ్ సిరీస్‌లు చేశారు. కానీ సౌత్‌లో మాత్రం స్టార్ హీరోలు అటు వైపే చూడలేదు. ఇక్కడ తెరకెక్కిన వెబ్ సిరీస్‌లే తక్కువ అంటే.. స్టార్లు అసలే నటించలేదు. కానీ ప్రయోగాలకు ఎప్పుడూ సిద్ధంగా ఉండే సీనియర్ హీరో విక్టరీ వెంకటేష్ మాత్రం ధైర్యం చేసి రెండేళ్ల ముందు అడుగు ముందుకు వేశారు. తన అన్న కొడుకు రానా దగ్గుబాటితో కలిసి 'రానా నాయుడు' సిరీస్ చేశారు. దీన్ని పాన్ ఇండియా సిరీస్‌గా చెప్పుకోవచ్చు. హాలీవుడ్ టీవీ షో 'రే డొనోవన్' ఆధారంగా నెట్ ఫ్లిక్స్ ఈ సిరీస్‌ను రూపొందించింది. కానీ తొలి సీజన్ చూసిన వెంకీ అభిమానులకు దిమ్మదిరిగిపోయింది. వెంకీ నోట వచ్చిన బూతు డైలాగులు.. సినిమాలో శ్రుతి మించిన శృంగార సన్నివేశాలు చూసి ఆయన ఫ్యాన్స్ బెంబేలెత్తిపోయారు. కొన్ని సీన్లు చూసి తట్టుకోలేక.. సిరీస్ పూర్తి చేయకుండా మధ్యలో వదిలేసిన వాళ్లు చాలామందే ఉంటారు. నిజానికి సీజన్-1 ఇంట్రెస్టింగ్‌గా సాగినా.. వల్గారిటీ ఎక్కువనే కారణంతోనే మన వాళ్లు దాన్ని అంతగా ఆదరించలేదు. ఇప్పుడిక సీజన్-2 వచ్చింది. ఫస్ట్ సీజన్ ఫీడ్ బ్యాక్‌ను దృష్టిలో ఉంచుకుని బూతులు, బోల్డ్ సీన్ల డోస్ తగ్గించారు. ఉన్నంతలో కొంచెం నీట్‌గానే సిరీస్ తీశారు. కానీ ఈసారి కంటెంట్ మరీ వీకైపోయింది. ముఖ్యంగా వెంకీ పాత్రను అయితే మేకర్స్ తేల్చిపడేశారు. ఓవరాల్‌గా సిరీస్ వీక్ అయినా.. రానా పాత్ర బాగానే హైలైట్ అయింది. తన పాత్ర బాగుంది. కానీ వెంకీ పాత్ర మాత్రం కూరలో కరివేపాకులా తయారైంది. ఇందులో వెంకీ ఉన్నా ఒకటే లేకున్నా ఒకటే అన్నట్లు చేశారు. కథలో ఏమాత్రం ప్రాధాన్యం లేని పాత్ర కావడంతో వెంకీ కూడా మొక్కుబడిగా నటించినట్లు అనిపిస్తుంది. ఆయన లుక్ కూడా కృత్రిమంగా అనిపించి.. అంతగా ఆకట్టుకోలేదు. ఇంకో సీజన్ పూర్తి చేయాలి కాబట్టి వెంకీ మమ అనిపించినట్లున్నాడు. మొత్తంగా వెంకీ డిజిటల్ ఎంట్రీ ఆయనతో పాటు అభిమానులకు ఒక చేదు జ్ఞాపకంగానే మిగిలేలా ఉంది.

# అఖండ 2 ఓటీటీ డీల్..



అఖండ చిత్రానికి సీక్వెల్‌గా అఖండ 2: తాండవంతో థియేటర్లలో సందడి చేయనున్నారు హీరో నందమూరి బాలకృష్ణ. బోయపాటి శ్రీను డైరెక్టర్. వీరి కాంబోలో వచ్చిన సింహ, లెజెండ్, అఖండ సినిమాలు మంచి విజయాన్ని అందుకున్నాయి. బాలయ్య బర్త్ డే సందర్భంగా వచ్చిన అఖండ టైటిల్ టీజర్ అందరినీ ఆకట్టుకుంది. పాన్ ఇండియా వైడ్‌గా వస్తున్న ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా తెరకెక్కిస్తున్నారు. అయితే, అఖండ 2 చిత్రానికి సంబంధించిన ఓటీటీ డీల్స్ ప్రస్తుతం జరుగుతున్నాయట. చిత్రయూనిట్ దాదాపు 80 కోట్ల వరకు చెబుతోందట. ఈ మూవీ రైట్స్ ని ఓటీటీ కొనడానికి అమెజాన్ ప్రయత్నిస్తోందట. మరి 80 కోట్లు పెట్టి ఈ చిత్రాన్ని అమెజాన్ సొంతం చేసుకుంటుందా?లేదా? అనేది చూడాలి. అఖండ 2 చిత్రం ఇక పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న ఓజీతో పోటీ పడుతున్న సంగతి తెలిసిందే. దసరా కానుకగా ఈ రెండు చిత్రాలు సెప్టెంబర్ 25న థియేటర్లలో సందడి చేయనున్నాయి. ఈ చిత్రం ఎం. తేజస్వి నందమూరి సమర్పణలో రామ్ అచంట, గోపి అచంట సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సంయుక్త మేనన్, ఆది పిన్ని శెట్టి తదితరులు ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్నారు. శ్రీ రామ్ ప్రసాద్, సంతోష్ డేటాకే చాయాగ్రహకులుగా వ్యవహరిస్తున్నారు.

## 'కన్నప్ప' ట్రైలర్ వచ్చేసింది..

# ఎలా ఉందంటే?







మంచు విష్ణు ప్రధాన పాత్రలో నటించిన తొలి పాన్ ఇండియా మూవీ 'కన్నప్ప'. ముకేష్ కుమార్ సింగ్ తెరకెక్కించిన ఈ సినిమాలో శివుడి పరమ భక్తుడు తిన్నడుగా విష్ణు నటించారు. తాజాగా ఈ సినిమా ట్రైలర్ ను మేకర్స్ విడుదల చేశారు. ఇందులో విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి. "తిన్నడు నివసించే గూడెంలో ఉన్న శివ లింగాన్ని కొందరు స్వాధీనం చేసుకోవాలని భావిస్తారు. ఈ క్రమంలో వారిని తిన్నడు ఎలా ఎదుర్కొన్నాడు.. మొదట శివుడు అంటే నచ్చని తిన్నడు.. శివుడికి పరమ భక్తుడు ఎలా అయ్యాడు?" అనే ఇంట్రెస్టింగ్ సన్నివేశాలు, యాక్షన్ సీన్స్ తో ట్రైలర్ ను రూపొందించారు. భారీ బడ్జెట్ తో నిర్మించిన ఈ మూవీలో రెబల్ స్టార్ ప్రభాస్ రుద్రుడిగా, బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్ కుమార్ పరమ శివుడిగా, హీరోయిన్ కాజల్ అగర్వాల్ పర్వతీ దేవీగా నటించారు. ఇక, మలయాళ మెగాస్టార్ మోహన్ లాల్, మంచు మోహన్ బాబు, శరత్ కుమార్, బ్రహ్మానందం తదితరులు కీలక పాత్రల్లో నటించారు. ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా జూన్ 27న విడుదల కానుంది.




E-PAPER
visit us @ http://e-paper.sooryasena.com



www.sooryasena.com

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **PALVAI JANAIAH,** PRINTED AT **R K ART PRINTERS,** H.NO. 1-9-277/23/B, VIDYANAGAR, NALLAKUNTA, HYDERABAD-500044, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 2-1-115/3/16/1, MAMILLAGADDA, SURYAPET-508213,NALGONDA DISTRICT, TELANGANA STATE. **EDITOR : PALVAI JANAIAH,**
**RNI. No: TELTEL/2023/85598,** CELL: 9951241048, EMAIL : srptsurya@gmail.com